ప్రేమతో మాట్లాడు
ఆలోచించి మాట్లాడు
అర్థం చేసుకొని మాట్లాడు
మంచి మాట్లాడు
తెలివిగా మాట్లాడు
నవ్వుతూ మాట్లాడు
మనస్సు విప్పి మాట్లాడు
పూర్తిగా విన్న తరువాత మాట్లాడు
మనస్సు నొప్పించకుండా మాట్లాడు
తక్కువ మాట్లాడు

TGTEL/25/A1132

మానవాళికి

# జనం వార్త

ప్రతి అక్షరం.. జనం కోసం..

మేడ్చల్ | బుధవారం | 26.08.2026 | సంపుటి : 2 | సంచిక : 54 | పేజీలు : 8 | వెల : 5/- | ఎడిటర్ : గడ్డమీది నాగరాజు పటేల్



తెలుగు రాష్ట్రాల మధ్య

## రహదారి అభివృద్ధి

**రూ.840.41 కోట్లతో విస్తరణకు కేంద్రం ఆమోదం**

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి**

న్యూఢిల్లీ, ఆగస్ట్ 25 : తెలుగు రాష్ట్రాలను కలిపే జాతీయ రహదారి 365 అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుట్టాయగూడెం-ఎల్ఎన్డీ పేట, పట్టిసీమ- కొవ్వూరు సెక్షన్ల మధ్య 45.09 కిలోమీటర్లతో రహదారి ఉన్నతీకరణ కోసం రూ.840.41 కోట్లతో కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర రోడ్లు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. 45 కిలోమీటర్ల 2 లేన్ల జాతీయ రహదారికి ఇరువైపులా రోడ్లు నిర్మించనున్నట్లు గడ్కర్ తెలిపారు. ఈ రహదారి

మిగతా 2 లో

# కొండా సురేఖ, చిన్నారెడ్డి ఔట్?



**ఆ ఇద్దరిపై వేటుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయం**

**నివేదికలో కఠిన చర్యలకు సిఫార్సులు**

- పిసిసి చీఫ్‌కు నివేదిక అందించిన మల్లు రవి
- కాంగ్రెస్‌లో క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరణ
- పార్టీలైన్ దాటితే చర్యలు ఉండాల్సిందేనని వెల్లడి
- కేంద్ర కమిటీ తీసుకునే నిర్ణయాలను బట్టి చర్యలు
- సమావేశంలో క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి

కాంగ్రెస్‌లో రెండు వికెట్లు పడబోతున్నాయి. కాంగ్రెస్ క్రమశిక్షణ ఉల్లంఘించిన ఇద్దరు నేతలను ఆయా పదవుల నుంచి తొలగించబోతున్నారు. పిసిసి క్రమశిక్షణా కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉండబోతున్నాయని తెలుస్తోంది. ఈ కక్రమంలో మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందింది. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి, వైస్ చైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివేదికను మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందజేశారు.

హైదరాబాద్, ఆగస్ట్ 25 : కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలను సురేఖ ఖండించాల్సిందని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. మొత్తంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కి క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. బీసీ సంక్షేమ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డిలను వారి పదవుల నుంచి తక్షణమే తప్పించాలని కమిటీ తన నివేదికలో స్పష్టంగా సిఫార్సు చేసినట్లు సమాచారం. వీరిద్దరి వైఖరి, వివాదాస్పద వ్యాఖ్యలు, శైలి వల్ల పార్టీకి మాత్రమే కాకుండా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజల్లో తీవ్ర చెడ్డపేరు వస్తోందని కమిటీ తన నివేదికలో కుండబద్దలు కొట్టింది. సీనియర్ నాయకులుగా ఉండి పార్టీ

-మిగతా 2 లో..



## మూసీ ఫేజ్-2కు త్వరగా టెండర్లు పిలవాలి

**న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ**

**త్వరత్వరగా మూసీ భూసేకరణ**

**అధికారుకు సీఎం రేవంత్ ఆదేశం**

మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించు కోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు.

హైదరాబాద్, ఆగస్టు 25 : మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని తెలిపారు. ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. త్వరగా పనులు జరిగేలా చూడాలన్నారు. పనుల్లో ఆలస్యం తగదని, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టుల పూర్తికి ముందుకు సాగాలని అన్నారు. హెచ్ఆర్డి బోధి పెవిలియన్‌లో జరిగిన

-మిగతా 2 లో..

## సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

**ఎందుకు అమెరికా పర్యటనో వివరంగా చెప్పాలి**

**మేయర్ మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి**

**నిబంధనల మేరకే కేంద్ర విదేశాంగశాఖ నిర్ణయాలు**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ**



న్యూఢిల్లీ, ఆగస్ట్ 25 : అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని కొట్టిపారేశారు. అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా

-మిగతా 2 లో..



## 22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**పొంగులేటిని వెంటనే బర్తర్ఫ్ చేయాలి**

**అసెంబ్లీలో ఈ అంశంపై సర్కార్‌ను నిలదీస్తాం**

**బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్**

హైదరాబాద్, ఆగస్ట్ 25 : మొత్తం 22ఎ నిషేధిత భూముల అక్రమాలపై తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అసలు ఈ భూములను ఎవరు నిషేధిత జాబితాలో పెట్టమన్నారో నిజాలు బయటపడాలని బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై శ్వేతపత్రం విడుదల చేయాలని, నిషేధిత జాబితాను వెబ్‌సైట్‌లో ఎందుకు బ్లాక్ చేశారో సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజల భూములతో చెలగాటమాడుతున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ముఖ్యమంత్రి తక్షణమే బర్తరఫ్ చేయాలని కోరారు. బాధితుల పక్షాన నిలబడి సెప్టెంబర్ 7న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో

-మిగతా 2 లో..

## క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్

**నిర్మాణానికి వడివడిగా అడుగులు**



- 15 నియోజకవర్గాల్లో టెండర్ ప్రక్రియ పూర్తి
- ఈ నెల 27 నుంచి 30 వరకు పారదర్శకంగా లక్కీడ్రా
- మరో 4 నియోజకవర్గాల్లో దరఖాస్తులకు ఆహ్వానం
- సెప్టెంబర్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ
- రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్ మహా నగరంలోని క్యూర్ పరిధిలో సొంతింటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల కలలను నిజం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసిందని పేదవాడికి కూడా నగరంలో సొంత ఇల్లు ఉండాలని, ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో సమగ్రంగా సమీక్షించారు.

హైదరాబాద్, ఆగస్ట్ 25 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టెండర్లు ప్రక్రియను పూర్తిచేశామని వెల్లడించారు. క్యూఆర్ పరిధిలోని తొలి విడతలో ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో 807.40 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని ఇందుకోసం జూన్ 20 నుంచి ఆగస్టు 15 తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించగా మొత్తం 60,720 దరఖాస్తులు అందాయని, వచ్చిన .దరఖాస్తులపై 360 డిగ్రీల క్షేత్రస్థాయి పరిశీలన, సమగ్ర విచారణ అనంతరం 40,900 మందిని అర్హులుగా, 19,820 మందిని అనర్హులుగా గుర్తించామన్నారు. అనర్హతకు గల కారణాలను దరఖాస్తుల వారీగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు

-మిగతా 2 లో..



**నేటి చికెన్ ధరలు**

| | |
|---|---|
| ఫారం ధర లైవ్ బర్డ్ | 135 (కిలో) |
| రిటైల్ లైవ్ బర్డ్ | 162 (కిలో) |
| డ్రెస్డ్ స్కిన్‌తో | 235 (కిలో) |
| స్కిన్ లెస్ | 267 (కిలో) |

12 గుడ్ల రిటైల్ ధర ₹74



## శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత

**సూచనలు, సలహాల్లో కమిటీలదే కీలక భూమిక**

**పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలి**

**శాసనమండలి కమిటీల సమావేశంలో గుత్తా, గడ్డం, ప్రసాద్‌ల సూచన**

హైదరాబాద్, ఆగస్ట్ 25 : శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నది. ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి అవసరమైన సూచనలు, సిఫారసులు చేయడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో షెడ్యూల్ తెగల వారికి సబ్సిడీ పథకాలు

-మిగతా 2 లో..

## భారీగా పెరిగిన బంగారం ధరలు

**తాజాగా తులనికి రూ.220 మాత్రమే తగ్గుదల**

**పదిరోజులుగా అంతర్జాతీయ ఒడిదుడుకుల పేరుతో కొనసాగుతున్న ధరలు**

పసిడి ప్రియులకు మంగళవారం స్వల్ప ఊరట లభించింది. గత కొన్ని రోజులుగా వరుసగా పెరుగుతున్న బంగారం ధరలకు నేడు బ్రేక్ పడింది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.220 తగ్గి రూ.1,63,750కు చేరగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.200 తగ్గి రూ.1,50,100 వద్ద ఉంది. అయితే ఈ తగ్గుదల చూసి బంగారం ధరలు దిగివస్తున్నాయని భావించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆగస్టు 16 నుంచి 25 వరకు కేవలం పది రోజుల్లోనే 24కె బంగారం 10 గ్రాములకు రూ.8,620, 22కె బంగారం రూ.7,900 మేర పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఇదే తరహా పరిణామం కనిపించింది. మూడు నెలలకు పైగా గరిష్ఠ స్థాయిని తాకిన తర్వాత స్పాట్ గోల్డ్ మంగళవారం కొద్దిగా వెనక్కి వచ్చింది.



ముంబై, ఆగస్ట్ 25 : ఆగస్టు 25న దేశీయ రిటైల్ రేట్ల ప్రకారం 24ఐ బంగారం గ్రాము ధర రూ.16,375. అంటే 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,63,750. 22ఐ బంగారం గ్రాము రూ.15,010, 10 గ్రాములకు రూ.1,50,100గా ఉంది. గత పదిరోజుల గణాంకాలను చూస్తే ఆగస్టు 20న ఒక్కరోజే 24 కె బంగారం గ్రాముకు రూ.430, 22కె బంగారం గ్రాముకు రూ.395 చొప్పున పెరిగింది. ఆగస్టు 21, 22, 24 తేదీల్లోనూ పెరుగుదల కొనసాగింది. అందుకే ఆగస్టు 25న

-మిగతా 2 లో..




# శాసన వ్యవస్థలో కమిటీలకు ఎంతో ప్రాధాన్యత

(మొదటిపేజీ తరువాయి)

అమలు కాక లబ్దిదారులు నేటికీ సబ్సిడీ పేపర్లను పట్టుకొని తిరుగుతున్నారు. అలాంటి పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ ఛైర్మన్ మరియు సభ్యులపైన ఉన్నదన్నారు. గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కార మార్గాలను సూచించాలి. కమిటీల సభ్యులు ప్రజల నుంచి వచ్చే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... లెజిస్లేటివ్ కమిటీలు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య ఒక ముఖ్యమైన వారధిగా పని చేయాలన్నారు. తద్వారా పథకాల అమలులో ప్రభుత్వం మెరుగైన ఫలితాలు సాదించేందుకు మరియు ప్రజలకు పథకాలు మరింతగా చేరువయ్యేందుకు ఉపయోగపడుతుంది. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 10.45 శాతం మంది ఉన్న షెడ్యూల్డ్ తెగల జీవన పరిస్థితులను అధ్యయనం చేయడం, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరును సమీక్షించడం, లోటుపాట్లను గుర్తించడం, వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన సూచనలను ప్రభుత్వానికి అందించడం ఈ షెడ్యూల్ తెగల సంక్షేమ కమిటీ ప్రధాన కర్తవ్యం అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం మరియు సమ్మిళిత అభివృద్ధి అనే ఆదర్శాల పట్ల మనందరి సమిష్టి నిబద్ధతకు వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటి ప్రతీక. కమిటీలు ప్రజల అవసరాలను అర్థం చేసుకుని, అర్థవంతమైన సిఫార్సుల ద్వారా వారి జీవన నాణ్యతను మెరుగుపరచడానికి దోహదపడాలి. మహిళల భద్రత మరియు ఆర్థిక సాధికారతకు సంబంధించిన పథకాలు, శిశు సంక్షేమ సంస్థలు మరియు అంగన్వాడీల పనితీరు, దివ్యాంగులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అలాగే వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న జీవన పరిస్థితులు మరియు ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై కమిటీ ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శాసన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... శాసనమండలి సంయుక్త కమిటీలు అత్యంత ప్రభావితమైనవి. బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికి ఈ సంయుక్త కమిటీ సూచనలు, సలహాలు ఉపయోగపడుతాయి. క్షేత్ర స్థాయిలోని సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారాలతో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం ద్వారా పరిష్కరించవచ్చు. జనాభాలో సగభాగంగా ఉన్న మహిళల సాధికారత కోసం ఈ కమిటీ ఇచ్చే సలహాలు, సూచనలు ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమైనవి. అదేవిధంగా శిశువులు, దివ్యాంగులు, వృద్ధుల రక్షణ, సంరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై కూడా కమిటీ రిపోర్టులు ఎంతో విలువైనవన్నారు. శాసన పరిషత్ సమావేశ మందిరంలో ఈరోజు జరిగిన శాసనమండలి (లెజిస్లేచర్) షెడ్యుల్ తెగల సంక్షేమ కమిటీ, వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ మరియు మహిళా, శిశు, వృద్ధుల సంక్షేమ కమిటీల ప్రారంభ సమావేశానికి శాసన పరిషత్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ హజాచరయ్యారు. వెల్ఫేర్ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు, సభ్యులు డాక్టర్ మురళీ నాయక్, రాందాస్ మాలోతు, కోవా లక్ష్మి, అనీల్ జాదవ్, తెల్లం వెంకట్రావు, శ్రీపాల్ రెడ్డి పింగళి బిసి వెల్ఫేర్ కమిటీ చైర్మన్ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సభ్యులు ఆర్. భూపతి రెడ్డి, చింతా ప్రభాకర్, శ్రీ గణెశిష్, రామారావు పవార్, యల్ రమణ, తీన్మార్ మల్లన్న.లు హాజరయ్యారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చిట్టెం పర్ణికా రెడ్డి, సభ్యులు మట్టా రాగమయి, కోవా లక్ష్మి, వాణీ దేవి. శాసన పరిషత్ కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతిలు కూడా హాజరయ్యారు. ముందుగా నూతన కమిటీ చైర్మన్లకు, సభ్యులకు పుష్ప గుచ్ఛాలతో అభినందనలు తెలిపిన చైర్మన్, స్పీకర్ గార్లు మరియు సెక్రటరీలు సమావేశాన్ని ప్రారంభించారు.

# సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు. ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్య్రం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు. ఇది సాధారణ పక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యానించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మామ్ధానీను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంకు యూఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమకు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవాదమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు. కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య రహదారి అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)



ఉన్నతీకరణతో పోలవరం ప్రాజెక్ట్, పరిసర గ్రామాలకు కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతం పొగాకు, చెరకు, ఫామాయిల్ తోటలతో నిండి ఉంటుందని.. ఈ హైవే అభివృద్ధితో మౌలిక సదుపాయాలు మెరుగు అవుతాయన్నారు. పంటల రవాణా వేగంగా, సురక్షితంగా జరుగుతుందని చెప్పారు. పంట పొలాల నుంచి మార్కెట్‌కు అనుసంధానం పెరుగుతుందని, స్థానికంగా జీవనోపాధి మెరుగవుతుందని గడ్కరీ పేర్కొన్నారు. అప్‌గ్రేడ్ చేసిన జాతీయ రహదారితో తెలుగు రాష్ట్రాల మధ్య కనెక్టివిటీ పెరగడంతో పాటు, ఇరురాష్ట్రాల ప్రయాణికులకు, పర్యాటకులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నేపథ్యంలో భక్తులు సులభంగా ఘాట్ల వద్దకు చేరుకోవడానికి, పోలవరం ప్రాజెక్ట్ సందర్శించేందుకు వీలవుతుందన్నారు.

# కొండా సురేఖ, చిన్నారెడ్డి ఔట్?

(మొదటిపేజీ తరువాయి)

రహితమైన, వివాదాస్పద రీతిలో ప్రవర్తించడం వల్ల ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతింటోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పదవుల నుంచి తొలగించాలని సిఫార్సు.. అధిష్టానం నిర్ణయంపై ఉత్కంఠ ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఐక్యతను కాపాడటానికి, ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని క్రమశిక్షణా కమిటీ అభిప్రాయపడింది. అందుకే మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని, అలాగే చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించాలని సిఫార్సు చేస్తూ ఉన్నత స్థాయికి నివేదికను పంపినట్లు తెలుస్తోంది. క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన ఈ కీలక నివేదిక కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ అధిష్టానం ఏ విధమైన కఠిన నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నెలకొంది. నివేదిక సమర్పించిన అనంతరం గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణ ఆధారంగా పీసీసీ అధ్యక్షుడికి నివేదిక ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ గౌరవాన్ని దెబ్బతీసే పనులు ఎవరూ చేయొద్దని.. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగేలా ఎవరూ మాట్లాడవద్దన్నారు. అన్ని అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇచ్చాం. హద్దులు దాటిన నేతలందరికీ స్పష్టమైన హెచ్చరిక ఇవ్వాల్సిన అవసరం ఉంది. క్రమశిక్షణా చర్యలు కఠినంగా ఉండాలని నివేదిక ఇచ్చాం అన్నారు. అందులో ఏముందో ముందే చెబితే అధిష్ఠానం నుంచి నాకు నోటీసు



లు వస్తాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎవరూ బయటపెట్టొద్దని ప్రధానంగా నివేదికలో పేర్కొన్నాం. కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యక్తిగతంగా కలవలేదు. గాంధీభవన్‌లో వివరణ లేఖ ఇచ్చి వెళ్లారు. ఈ నివేదికను సీఎం రేవంత్‌కు ఇవ్వలేదు. పార్టీకి సంబంధించిన విషయం కాబట్టి పీసీసీ అధ్యక్షుడికి అందజేశాం. ఈ విషయంలో ఊహాజనిత అంశాలు ప్రచారం చేయొద్దని మల్లు రవి అన్నారు. అయితే కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పీసీసీ అధ్యక్షుడికి సమర్పించిన నివేదికలో క్రమశిక్షణ కమిటీ పలు సిఫార్సులు చేసినట్లు సమాచారం. పార్టీ నియమాలను కొండా సురేఖ ఉల్లంఘించడం ఇది మూడోసారి. ఇంకా ఉపేక్షిస్తే పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని, సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని సిఫార్స్ చేసినట్లు తెలుస్తోంది. సీనియర్ నేతగా ఉన్న చిన్నారెడ్డి పార్టీలో సుదీర్ఘకాలం ఎన్నో పదవులు అనుభవించారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గానూ పనిచేశారు. ఆయన కూడా పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడారు. క్యాబినెట్ ర్యాంకు పదవిలో ఉన్న చిన్నారెడ్డిని కూడా ఆ పదవి నుంచి తొలగించాలని క్రమశిక్షణ కమిటీ సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. కమిటీ నివేదిక నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలపై కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందుపరిచి టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పంపారని తెలిపారు. మంగళవారం వీరిపై మీడియాలో వచ్చిన కథనాలను చూసి ఓ అంచనాకు వచ్చామని మల్లు ర వి పేర్కొన్నారు. అలాగే గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలో క్రమశిక్షణ ప్రధానమైనదని పేర్కొన్నారు. క్రమశిక్షణపైనే పార్టీ గౌరవం ఆధారపడి ఉంటుందన్నారు. ఆ గౌరవం ఉంటేనే మళ్ళీ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. అధిష్ఠానం దీనిపై సమీక్షించి ఏ నిర్ణయం తీసుకున్నా, ఆ వివరాలను మీడియా ద్వారా వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# 22ఎ భూములపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

(మొదటిపేజీ తరువాయి)

జరిగేలా పోరాడతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తమ్ముడికి మాత్రం వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను కట్టబెడతారని, సామాన్య ప్రజల ఆస్తులను మాత్రం 22ఎలో పెట్టి ఇబ్బందుల పాలు చేస్తారని హరీశ్ రావు విమర్శించారు. చివరికి అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్, సీఎం ఇల్లు కూడా 22ఎ నిషేధిత జాబితాలోనే ఉన్నాయంటే ఈ ప్రభుత్వ పనితీరు ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ప్రభుత్వ భూములున్నా హెచ్ఎండీఏ, టీజీఐఐసీ, హౌసింగ్ బోర్డు భూములతో పాటు పిల్లలు ఆడుకునే వెయ్యి గజాల పార్కును కూడా రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టారని, ఇలా అమ్ముకుంటూ పోతే రేపు బడికి, గుడికి, చివరకు స్మశాన వాటికకు కూడా భూమి మిగలదని ధ్వజమెత్తారు. కమిషన్ల కక్కుర్తి కోసమే సామాన్య ప్రజల ఆస్తులను ప్రభుత్వం నిషేధిత జాబితాలోకి నెట్టిందని బీఆర్ఎస్ డిప్యూటీ లీడర్, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ఎం.జే. గార్డెన్స్‌లో 22ఎ భూముల సమస్యలతో సతమతమవుతున్న బాధిత కుటుంబాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరేటి వెంకన్న తదితరులతో కలిసి బాధితుల ఆవేదనను స్వయంగా అడిగి తెలుసుకున్న హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీ పక్షాన వారికి పూర్తి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పదునైన విమర్శలు గుప్పించారు. 22ం కుట్ర వెనుక భారీ కమిషన్ల బాగోతం దాగి ఉందన్న ఆయన, ఈ అక్రమాల్లో ఏ-1గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏ-2గా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. 50-50 కమిషన్ల కోసమే లక్షలాది మంది ప్రజలను నిద్రలేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. 98 శాతం భూములను 22ం



జాబితా నుంచి తొలగించామని మంత్రి పొంగులేటి పచ్చి అబద్దాలు ఆడుతున్నారని, అదే నిజమైతే వందలాది మంది బాధితులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి ఇక్కడికి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. తప్పు చేసింది ప్రభుత్వం అయితే, దానిని సరిదిద్దుకోవడానికి దరఖాస్తుల పేరుతో సామాన్యులు ఆఫీసుల చుట్టూ ఎందుకు తిరగాలని నిలదీశారు. 58 ఏళ్ల క్రితం ఏర్పడిన పద్మారావు నగర్ ఫేజ్-1, 1950ల నాటి ఫీల్డ్, నిజాంపేట్ లాంటి కాలనీల్లోని దశాబ్దాల క్రితం నాటి పట్టా భూములను కూడా 22ంలో చేర్చడం తుగ్లక్ చర్య కాక మరేమిటని హరీశ్ రావు ప్రశ్నించారు. మహబూబ్‌నగర్‌కు చెందిన ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీలో విల్లాకు, రూ. 30 వేలు వసూలు చేస్తున్నారని, డబ్బులు ఇస్తేనే పని అవుతుందని బాధితులు బహిరంగంగా వాపోతున్నారని తెలిపారు. అమీన్‌పూర్ నుంచి వచ్చిన బాధితుడిని ఎంఆర్వో, ఆర్డీవో, కలెక్టర్ అని తిప్పించుకుని, చివరకు బయట బ్రోకర్లను కలిస్తేనే పని అవుతుందని బెదిరిస్తున్నా రన్నారు. ఈ సమస్య కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి ఎకరాల వ్యవసాయ భూములను 22ంలో పెట్టారని, దీనివల్ల రైతులకు రైతుబంధు, ఎరువులు, విద్యుత్ కనెక్షన్లు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# మూసీ ఫేజ్-2కు త్వరగా టెండర్లు పిలవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఈ సమిక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి తెలిపారు ఈ నెల 27, 28, 29, 30 తేదీల్లో ఆయా ప్రాంతాల్లోని ప్రత్యేక ఫంక్షన్ హాళ్లలో ప్రజలు, అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలోనే పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహిస్తామని ప్రతి కేంద్రానికి ఒక ప్రత్యేక పర్యవేక్షణాధికారిని కూడా నియమించామని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా లబ్దిదారుల తుది జాబితా ప్రకటించిన తర్వాత ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ. 10,000 ఈఎండీ మొత్తాన్ని వెంటనే వారి ఖాతాల్లోకి తిరిగి జమ చేస్తామని మంత్రి గారు స్పష్టం చేశారు. 27వ తేదీన రాయదుర్గం, కెపిహెచ్‌బి కాలనీ, మైలార్‌దేవరపల్లి, రెడ్ హిల్స్, 28న కౌకూర్,పాటిగెడ్డ,జల్‌పల్లి, కుల్సుంపుర , 29న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కోలనీ, బోయన్‌పల్లి, బండ్లగూడ ( ఎల్ఐజి కాలనీ), నందిముసలిగుడ, 30వ తేదీన గాజుల రామారం, అంబర్ పేటలోని సిటీపోలీస్ లైన్స్, గడ్డిన్నారం, ఆర్/బి క్వార్టర్స్,పోచారం (ఎల్ఐజి కాలనీ)లో లక్కీడ్రా నిర్వహిస్తారని మంత్రి గారు తెలిపారు. క్యూర్ పరిధిలో కొత్తగా మరో నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థలాలను ఎంపిక చేశామని తెలిపారు .ఒక్కో నియోజకవర్గంలో 480 ఇళ్ల చొప్పున మొత్తం 1,920 ఇళ్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గం లో హయత్‌నగర్ గ్రామంలోని అమంగల్, గోషామహల్ నియోజకవర్గంలోని నాంపల్లి, ముషీరాబాద్ నియోజకవర్గంలోని జమిస్తాన్‌పూర్ (ఆర్టీసీ క్వార్టర్స్), చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని బండ్లగూడలో (ఫలక్‌నుమా సమీపంలో) ఇళ్లు నిర్మించేందుకు వీలుగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నాలుగు నియోజకవర్గాల పరిధిలోని అర్హులైన ప్రజలు ఇందిరమ్మ టవర్స్ కోసం సెప్టెంబర్ 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాలకు వర్తింపజేసిన నిబంధనలే ఈ కొత్త దరఖాస్తులకూ వర్తిస్తాయన్నారు. ఇందిరమ్మ టవర్స్ ప్రత్యేకత కేవలం అపార్ట్‌మెంట్‌లో ఒక ఇల్లు ఇవ్వడంలోనే లేదని నగరంలో విలువైన భూమిపై ఒక కుటుంబానికి శాశ్వత ఆస్తి, భద్రమైన భవిష్యత్, ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతిపాదిత విస్తీర్ణం 525 చదరపు అడుగులు. అన్‌డివైడెడ్ షేర్ విధానంలో సుమారు 20?25 గజాల భూమిని లబ్దిదారుల పేరుతో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నామని ప్రాంతాన్ని బట్టి లబ్దిదారులకు అందే భూమి విలువ రూ.60 లక్షల నుంచి రూ.కోటికి పైగా ఉండనుందన్నారు. ఇంత విలువైన ఆస్తిని పేద కుటుంబానికి అందించడంతో పాటు, ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల పూర్తి సబ్సిడీ అందిస్తోందని లబ్దిదారుడి వాటా కేవలం రూ.6 లక్షలు మాత్రమే, అది కూడా నాలుగు విడతల్లో చెల్లించే విధంగా అవకాశం కల్పించామన్నారు.

# భారీగా పెరిగిన బంగారం ధరలు

(మొదటిపేజీ తరువాయి)

కనిపించిన రూ.22, రూ.20 తగ్గుదల పెద్ద ట్రెండ్‌ను మార్చినట్లు చెప్పలేం. ఇతర మార్కెట్ డేటా కూడా బంగారం బలమైన అప్‌ట్రెండ్‌లో ఉన్న విషయాన్ని సూచిస్తోంది. ఆగస్టు 3న 24కె బంగారం 10 గ్రాములకు రూ.1,41,155 వద్ద కనిష్ఠంగా ఉండగా, ఆగస్టు 25 నాటికి రూ.1,63,437 స్థాయికి చేరింది. అంటే ఆగస్టులో ఇప్పటివరకు దాదాపు 15.8 శాతం పెరుగుదల నమోదైంది. 22ఐలోనూ దాదాపు ఇదే స్థాయి పెరుగుదల కనిపించింది. అయితే వేర్వేరు వెబ్‌సైట్లు, బులియన్ మార్కెట్‌లు, నగల దుకాణాలు అప్‌డేట్ చేసే సమయం, పన్నులు, స్థానిక ప్రీమియం వంటి కారణాలతో ఒకే రోజున చూపించే ధరల్లో స్వల్ప తేడాలు ఉండొచ్చు. దేశీయ రిటైల్ రేట్ల ప్రకారం హైదరాబాద్, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, పుణె వంటి నగరాల్లో 24కె బంగారం గ్రాము ధర సుమారు రూ.16,375గా ఉంది. చెన్నైలో రూ.16,398, ఢిల్లీలో రూ.16,390, వడోదర,అహ్మదాబాద్‌లో రూ.16,380గా ఉంది. 22ఐలోనూ నగరాల మధ్య స్వల్ప తేడాలే కనిపిస్తున్నాయి. దేశీయ మార్కెట్లో బంగారం ధరల మార్పులకు అంతర్జాతీయ ధరల పెరుగుదలతో పాటు డాలర్ కదలికలు, అమెరికా బాండ్ ఈల్డ్స్, సురక్షిత పెట్టుబడుల వైపు డిమాండ్ వంటి అంశాలు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఆగస్టు 24న అమెరికా దీర్ఘకాలిక రుణాల బైబ్యాక్ ప్రణాళిక, బాండ్ ఈల్డ్స్?డాలర్‌లో తగ్గుదల వంటి పరిణామాలు బంగారం ధరకు మద్దతుగా నిలిచాయి. అంతర్జాతీయంగా బంగారం మంగళవారం మూడు నెలల గరిష్ఠాన్ని తాకిన తర్వాత స్వల్పంగా వెనక్కి వచ్చింది. స్పాట్ గోల్డ్ ఔన్సుకు శ్రీ4,640.39 వద్ద ఉంది. అమెరికా ద్రవ్యోల్బణ డేటా, ఫెడ్ చైర్ కెవిన్ వార్ష్ జాక్సన్ హోల్ ప్రసంగం తదుపరి దిశను నిర్ణయించడంలో కీలకంగా మారనున్నాయి. అందుకే రాబోయే రోజుల్లో ధరల్లో వేగవంతమైన హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉంది.ఇప్పుడు చాలామంది మొబైల్ యాప్స్ ద్వారా డిజిటల్ గోల్డ్ కొనుగోలు చేస్తున్నారు. డిజిటల్ గోల్డ్ ధర సాధారణంగా అంతర్జాతీయ స్పాట్ ధర, దేశీయ బులియన్ ధర, రూపాయి మారకం విలువ, ప్లాట్‌ఫామ్ ప్రైసింగ్ వంటి అంశాల ఆధారంగా మారుతుంది. అందువల్ల ఒక యాప్‌లో కనిపించే కొనుగోలు ధర, విక్రయ ధర నగల షాపు రేటుతో అచ్చం ఒకేలా ఉండకపోవచ్చు. అంతేకాకుండా డిజిటల్ గోల్డ్‌లో మేకింగ్ ఛార్జీలు ఉండకపోయినా, కొనుగోలు,విక్రయ ధరల మధ్య వ్యత్యాసం ఉంటుంది. ఇన్వెస్ట్‌మెంట్ ఉత్పత్తిగా చూడటం మంచిది. గతపది రోజుల గణాంకాలు స్పష్టమైన పెరుగుదల చూపుతున్నాయి. . నిపుణుల అంచనా ప్రకారం అంతర్జాతీయ బంగారం 4,500 స్థాయిని దాటి 4,600 వైపు కదిలే అవకాశం ఉందని అంచనా ఉంది.

# స్థానిక ఎన్నికల్లో పట్టుదలగా పనిచేయాలి

- నియోజకవర్గాన్ని వదిలి బయటకు వెళ్లరాదు
- ఎన్నికల్లో గెలుపు వైసిపికి అత్యంత ముఖ్యం
- అధికార దుర్వినియోగం జరగకుండా అడ్డుకోవాలి
- పార్టీ ముఖ్యనేతలతో ఎన్నికలపై జగన్ దిశానిర్దేశం

**అమరావతి,ఆగస్ట్25:** స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే ప్రజలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పష్టమైన తీర్పు ఇస్తారని అన్నారు. గతంలో స్థానిక ఎన్నికల సందర్భంగా అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు, ప్రలోభాలు చూశామని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని జగన్ సూచించారు. ఇవి కేవలం గెలుపోటములకు సంబంధించిన ఎన్నికలు కాదని, పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన ఎన్నికలని అన్నారు. అధికార పార్టీ నుంచి ఎలాంటి ఒత్తిళ్లు, దౌర్జన్యాలు ఎదురైనా నాయకుడు తమ వెంట ఉన్నాడనే భరోసా కార్యకర్తలకు కల్పించాలని సూచించారు. పార్టీ ముఖ్య నేతలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు జగన్.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, 175 అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు హాజరయ్యారు..ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటన తమకు అనుకూలంగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ చైర్మన్, ఎంపీపీ, జడ్పీ చైర్మన్, మేయర్ వంటి కీలక పదవులకు బలమైన అభ్యర్థులను ఎంపిక చేయాలని పార్టీ నేతలకు సూచించారు. అవసరమైన చోట కార్యకర్తలకు అండగా నిలిచేందుకు కుటుంబ సభ్యులను కూడా పోటీలోకి దింపడానికి వెనుకాడవద్దని అన్నారు. ఏకగ్రీవాలకు అంగీకరిస్తే కఠిన నిర్ణయాలు ఉంటాయని జగన్ హెచ్చరించారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలు జరిగేందుకు అవకాశం ఇవ్వొద్దని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే, తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి కో-ఆర్డినేటర్లు పార్టీ అభ్యర్థులుగా ఉండరని తెలిపారు. ఎన్నికల అనంతరం అభ్యర్థులను ఎక్కడెక్కడ నిలబెట్టారు, వారికి ఎమ్మెల్యే అభ్యర్థులు ఎంత



బలంగా మద్దతిచ్చారనే అంశాలపై నివేదికలు తీసుకుంటానని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండటంతో అభ్యర్థి వ్యక్తిగత బలం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపికలో భావోద్వేగాలు, వ్యక్తిగత ఈగోలకు తావివ్వకుండా అందరినీ కలుపుకొని వెళ్లాలని సూచించారు. ఒక్కో ఓటు కూడా కీలకమని, తొమ్మిది ఓట్లతో గెలిచిన సందర్భాలు, తొమ్మిది ఓట్లతో ఓడిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. 'గెలుపే ముఖ్యం.. గెలుపు కోసం ఈగోలను పక్కన పెట్టాలి' అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేసి, సమర్థుడైన కార్యకర్త చుట్టూ ఏకాభిప్రాయం తీసుకురావాలని జగన్ సూచించారు. రాబోయే 60 నుంచి 70 రోజులు నాయకులు తమ నియోజకవర్గాలను దాటి వెళ్లకుండా స్థానిక ఎన్నికలపైనే పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని అన్నారు. ఇంటింటి ప్రచారం ద్వారా వైఎస్సార్‌సీపీ పాలన, కూటమి పాలన మధ్య ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పోలీసు అధికారులు తమ పదవులను దుర్వినియోగం చేయకుండా న్యాయంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జగన్ కోరారు. కార్యకర్తలను వేధించే లేదా అన్యాయం చేసే అధికారుల వివరాలను నమోదు చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారులపై భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా తటస్థంగా వ్యవహరించాలని కోరారు వైసీపీ అధినేత వైఎస్ జగన్..



# నకిలీ వైద్యుల దందా

## 11మందిని అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్

**హైదరాబాద్, ఆగస్టు 25 :** హైదరాబాద్ నగరంలో నకిలీ వైద్యుల ముఠాపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు విరుచుకు పడ్డారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్ల పరిధిలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో ఏకంగా 11 మంది నకిలీ డాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల పేరుతో సృష్టించిన నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లను అడ్డుపెట్టుకుని, వీరు నగరంలోని పలు కీలక ప్రాంతాల్లో ఏకంగా క్లినిక్‌లు తెరిచి ప్రాక్టీస్ చేస్తున్నారు. ఎటువంటి అర్హత లేకపోయినా రోగులకు అల్లోపతి వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. వీరు నగరంలో ఎక్కడెక్కడ క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు? ఏయేవిశ్వవిద్యాలయాల నుంచి నకిలీ సర్టిఫికెట్లు పొందుపరిచారు? రోగులకు ఎలాంటి వైద్యం, మందులు అందిస్తున్నారు? అనే కీలక అంశాలపై పోలీసులు ప్రస్తుతం లోతుగా విచారణ జరుపుతున్నారు. అర్హత లేని నకిలీ వైద్యుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. నకిలీ ధ్రువపత్రాలతో వీరంతా వైద్యులుగా చలామణి అవుతున్నారు. ఇలా 11 మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. జూబ్లీహిల్స్, సికింద్రాబాద్ జోన్లలో ప్రత్యేక ఆపరేషన్ పేరిట పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అర్హత లేకున్నా క్లినిక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు సెలైన్లు, ఇంజక్షన్లు, మందులు ఇస్తున్నట్లు గుర్తించినట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపారు. పారామెడికల్ కోర్సు చేసిన ఓ మహిళ అనుమతులు లేకుండా నాలుగేళ్లుగా క్లినిక్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. పట్టుబడిన 11 మంది నకిలీ వైద్యులను అదుపులోకి తీసుకుని మందులను స్వాధీనం చేసుకున్నారు.

# హైదరాబాద్ నగర శివార్లలో అక్రమ పాన్ మాసాల తయారీ

- గుట్టు రట్టు చేసిన జీఎస్టీ అధికారులు
- పాన్ మసాలాలతో 160 కోట్ల జీఎస్టీ ఎగవేత
- కీలక నిదితుడిని అరెస్ట్ చేసిన అధికారులు

**హైదరాబాద్, ఆగస్ట్ 25 :** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో అక్రమ పాన్‌మసాలా, పొగాకు తయారీ కేంద్రం గుట్టును సెంట్రల్ జీఎస్టీ అధికారులు రట్టు చేశారు. హైదరాబాద్ నగర శివార్లలో ఓ షెడ్‌లో రహస్యంగా వీటిని అక్రమంగా తయారీ చేస్తున్నట్లు వారికి సమాచారం అందింది. ఈ సందర్భంగా కీలక వ్యక్తిని అరెస్ట్ చేశారు. నిందితుడిని హైదరాబాద్ ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టులో హాజరు పరిచారు. అతడికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీని కోర్టు విధించింది. ఆగస్టు 20వ తేదీన ఈ కేంద్రంపై సీజీఎస్టీ అధికారులు దాడులు నిర్వహించారు. సుమారు 5,500 కిలోల ప్యాక్ చేసిన పాన్ మసాలా, పొగాకు నిల్వలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన 76 లక్షల విలువైన సరుకును సీజ్ చేశారు. ఈ దాడుల్లో 2,015 కిలోల పాన్ మసాలా మిశ్రమంతోపాటు 810 కిలోల పొగాకు స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా 40 ఎఫ్ఎఫ్ఎస్ ప్యాకింగ్ యంత్రాలను సీజ్ చేశారు. కేంద్రంలో 56 మంది కార్మికుల పని చేస్తున్నట్లు గుర్తించారు. పలు బ్రాండ్లతో పాటు పేరు లేని పాన్ మసాలా, జర్దాను తయారీ చేస్తున్నట్లు సీజీఎస్టీ అధికారులు కనుగొన్నారు. ఈ అక్రమ ఉత్పత్తుల రవాణాకు వినియోగిస్తున్న రెండు వాహనాలు సీజ్ చేశారు. భారీగా ప్యాకింగ్ మెటీరియల్‌తోపాటు పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇక జీఎస్‌టీ, హెచ్ఎస్ఎన్ఎస్ సెస్, కేంద్ర ఎక్సైజ్ సుంకం చెల్లించకుండా ఈ ఉత్పత్తుల విక్రయిస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు పన్ను, సెస్ ఎగవేత విలువ సుమారు రూ.160 కోట్లుగా గుర్తించామని వివరించారు. యంత్రాల సంఖ్య, సామర్థ్యం, నిల్వలు, సిబ్బంది వివరాల ఆధారంగా పన్ను ఎగవేత అంచనా వేసినట్లు సీజీఎస్టీ అధికారులు తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండానే ఈ పాన్‌మసాలా, పొగాకు ఉత్పత్తులను నిందితులు తయారీ చేస్తున్నారని సీజీఎస్టీ అధికారులు చెప్పారు.

# ఇద్దరు చిన్నారుల అదృశ్యం కలకలం

## ఘట్కేసర్‌లో నిందితుడిని పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్, ఆగస్ట్ 25 :** నగరంలోని గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు చిన్నారుల అదృశ్యం తీవ్ర కలకలం రేపింది. అయితే గంటల వ్యవధిలోనే చిన్నారుల మిస్సింగ్ కేసును పోలీసులు ఛేదించడంతో కథ సుఖాంతమైంది. గచ్చిబౌలిలోని రాఘవ ప్రాజెక్ట్ లేబర్ క్యాంప్ నుంచి ప్రమీలా ముర్ము (4), సంగీత (3) అనే ఇద్దరు చిన్నారులు కనిపించకుండా పోయారు. సహోద్యోగి చాకు సోరెన్.. చిన్నారులను దుకాణానికి తీసుకెళ్తానని చెప్పి తీసుకెళ్లాడు. అయితే ఎంతసేపటికీ వారు తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినప్పటికీ పిల్లల ఆచూకీ లభించలేదు. అర్ధరాత్రి అయినా చిన్నారులతో పాటు చాకు సోరెన్ కూడా తిరిగి రాకపోవడంతో సోమవారంరాత్రి ఒంటి గంట ప్రాంతంలో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని ఘట్కేసర్ రైల్వే స్టేషన్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆపై చిన్నారులను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. గంటల వ్యవధిలోనే పిల్లల ఆచూకీ లభించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ.. పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు

- ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి
- సిఎం రేవంత్‌కు బాధ్యతారాహిత్యం కూడదు
- బిజెపి సభలో ఎంపి ఈటలె రాజేందర్ విమర్శలు
- స్వల్పంగా దెబ్బతిన్న రామచంద్ర రావు ఆరోగ్యం




**హైదరాబాద్,ఆగస్టు 25 :** 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి – భాజపా లడాయి' పేరుతో భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉంటుందన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నిరాహార దీక్ష చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అస్వస్థతకు గురయ్యారు. రామచందర్ రావును పరీక్షించిన వైద్యులు.. బీపీ 90/60గా ఉన్నట్లు తెలిపారు. 'ఫీజు బకాయి–భాజపా లడాయి' పేరుతో భాజపా నేతలు రెండో రోజు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. రామచందర్ రావు దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్ పలువురు భాజపా నేతలు మద్దతు తెలిపారు.

# వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

- నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి
- ప్రతి ఒక్కరికి పని కల్పించి ఆదుకోవాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్, ఆగస్టు 25 :** రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు ఇచ్చిన టా÷–గ్గ÷ట్‌లో 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశర చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఔటఓ÷ా హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశర చేశారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశిరచారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశిరచారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# శ్రీశైలం బోర్డు పలు కీలక నిర్ణయాలు

- శని, ఆదివారాల్లో సర్వదర్శనం నిలిపివేత
- భక్తులు వేచి ఉంటేదా 3 అంతస్తుల క్యూ కాంప్లెక్స్ నిర్మాణం

**శ్రీశైలం,ఆగస్ట్25 :** మంగళవారం జరిగిన శ్రీశైలం దేవస్థానంలో 10వ ట్రస్ట్ బోర్డు సమావేశంలో పూలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ బోర్డు 18 అంశాలను చర్చలో పెట్టింది. 15 అంశాలకు ఆమోదం తెలపగా.. 3 అంశాలు వాయిదా పడ్డాయి. సమావేశం అనంతరం ట్రస్ట్ బోర్డు సభ్యులు మాట్లాడుతూ.. 'భక్తుల సౌకర్యార్థం శని, ఆది, సోమవారాలలో స్పర్శదర్శనాన్ని నిలుపుదల చేశాం. భక్తుల సౌకర్యార్థం 12 వేల మంది వేచి ఉండేలా 3 అంతస్తుల క్యూ కాంప్లెక్స్ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభిస్తాం. శ్రీశైల దక్షిణ ద్వారమైన జ్యోతిస్సిద్ధవట ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం అని అన్నారు. ఈ నెల 29 నుంచి 31 వరకు సిద్ధవటంలో నూతన ధ్వజప్రతిష్ఠా కార్యక్రమం చేస్తాం. 2026 –27 ఏడాదికి సంబంధించి దేవస్థాన జమా ఖర్చులు పరిశీలన జరుగుతుంది. 19 లక్షల రూపాయలతో శివసేవకుల వసతిలో పరుపులు, దిండ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. 9.20 లక్షల రూపాయలతో గణేశసదన్, రింగ్‌రోడ్డు సెంట్రల్ పార్కింగ్‌లో సిమెంట్ కాంక్రీట్ వేయాలని నిర్ణయించాం. 32 లక్షల రూపాయలతో పబ్లిక్ టాయిలెట్స్, డ్రైనేజీ మరమ్మతులు, ఎ÷–లోరింగ్ పనులు చేయాలని తీర్మానించాం. భక్తులు సమర్పించే వస్త్రాల స్వీకరణకు ఆలయంలో వస్త్రాల స్వీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాం' అని తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై దృష్టి పెట్టండి

- వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి
- ఎల్‌నినో ప్రభావంతో పంటల మార్పిడి జరగాలి
- నీట్ పరీక్ష పక్కాగా జరిగేలా చర్యలు
- కలెక్టర్లకకు సిఎస్ సంజయ్ జాజు దిశానిర్దేశం



**హైదరాబాద్,ఆగస్ట్25 :** సీజనల్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలనిఅధికారులకు సీఎస్ సంజయ్ జాజు సూచించారు. వర్షాలు, వరదలు నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, ప్రజలకు అవసరమైన సేవలు, నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్లతో ఆయన సమీక్షించారు. ఆయా అంశాలపై చేపడుతున్న చర్యలను కలెక్టర్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇక నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సీఎస్ ప్రత్యేకంగా సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక వసతులు, భద్రత, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా తదితరత అంశాలపై అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. ఈ ప్రవేశపరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు. ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో పంట మార్పిడి విధానాలపై రైతులను మరింత చైతన్యపరిచి వ్యవసాయసాగుకు అనుసరించాల్సిన నూతన విధానాలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల వారీగా సీజనల్ పరిస్థితులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకుంటున్న ముందస్తు చర్యలపై సీఎస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. పంటల వైవిధ్యీకరణ (క్రాప్ డైవర్సిఫికేషన్) అవసరాన్ని చెబుతూ, తక్కువ నీటి అవసరం ఉండే, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన పంటలను సాగు చేసేలా రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. పంటల వైవిధ్యీకరణ వ్యూహంలో భాగంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులను సిఎస్ ఆదేశించారు. నెల 30వ తేదీన జరగనున్న ప్రవేశ పరీక్ష సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు జిల్లాల్లో చేపడుతున్న ఏర్పాట్లను సీఎస్ సమీక్షించారు.

# ఫీజులే చెల్లించరు.. విదేశీ విద్య ఎలా వస్తుంది?

- లక్షలాది విద్యార్థుల మానసిక క్షోభ అర్థం కావడం లేదా
- ఫీజు చెల్లింపుల సిఎం రేవంత్ రెడ్డిపై బండి విమర్శలు



**హైదరాబాద్,ఆగస్టు 25 :** ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదని.. విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఫీజు బకాయిలు అందక ఉన్న కాలేజీలే మూత పడుతు న్నాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యా స్పదమని ఎద్దేవా చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లక్షలా ది మంది విద్యార్థులు పడుతున్న మాన సిక క్షోభ సీఎంకు పట్టదా అని నిలదీ శారు. 'సర్టిఫికెట్లు ఇవ్వ కుండా కాలేజీ యాజమాన్యాలు.. విద్యార్థులకు చేస్తున్న అవమానాలు కనిపిం చడం లేదా? ఫీజు బకాయిలు అడిగితే కాలేజీ యాజమాన్యాలను బెదిరించడం తప్ప కాంగ్రెస్ సర్కార్ సాధించిందేమిటన్నారు. ఫీజు రీయింబర్స్ బకాయిల వల్ల దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నా పట్టదా? ఇందిరమ్మ రాజ్యమంటే దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు ఉన్నత విద్యకు దూరం చేయడమేనా? వన్ టైం సెటిల్‌మెంట్ కింద బకాయిలన్నీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది?' అంటూ బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. మామిలిచ్చి మోసం చేయడంలో బీఆర్ఎస్ సర్కార్‌ను మించిపోతున్నారని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. తక్షణమే రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే బీజేపీ స్టేట్ చీఫ్ రాంచంద్రరావు 'ఫీజు బకాయి– బీజేపీ లడాయి' దీక్ష చేపట్టారని చెబుతూ.. ఆయన 'దీక్ష'కు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి దీక్షకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమిస్తున్నారన్నారు. రాంచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచేదాకా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.



# ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

- స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**హైదరాబాద్, ఆగస్ట్ 25 :** దేవాదుల ప్రాజెక్టును ఏడాదిలోగా వందశాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు జలసౌధలో దేవాదుల ప్రాజెక్టు పై జరిగిన సమీక్షలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రాజెక్టు పనులను ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రంగా సమీక్షించి, ఎక్కడ పనులు నిలిచిపోయాయి, అందుకు కారణాలేంటి.. వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలేంటి అనే అంశాలను పాయింట్‌వారీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సమస్యను గుర్తించకుండా పనులు పూర్తవుతాయి అంటూ కాలయాపన చేయడం సరికాదని, ప్రతి సమస్యకు స్పష్టమైన పరిష్కారం, బాధ్యత, గడువు నిర్ణయించాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులు, నిధులు, కాంట్రాక్టు ఏజెన్సీలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ఇంజినీర్లు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉన్న అధికారులతో స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సమగ్ర సమీక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమస్య ఎక్కడ ఉందో ముందుగా గుర్తించాలి.. కారణాన్ని విశ్లేషించాలి.. పరిష్కారాన్ని ఖరారు చేసి అమలు చేయాలి. ఫలితం వచ్చే వరకు నిరంతరం పర్యవేక్షించాలి. దేవాదుల పూర్తి విషయంలో ఎలాంటి కాలయాపనకు తావులేదుఅని మంత్రి స్పష్టం చేశారు

# ఉచిత పథకాలకు తాను వ్యతిరేకం

- వాటితో ఆర్థికంగా తీరని నష్టం
- విద్యావైద్యంలనేఉచితంగా ఇవ్వాలి
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**నెల్లూరు, ఆగస్ట్ 25 :** మరోసారి ఉచిత పథకాలపై తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పేశారు వేడుకల్లో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు.. నెల్లూరు జిల్లా వింజమూరులోని వైఆర్ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత పథకాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఉదయగిరి ప్రాంత ప్రజలు తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వెంకయ్య నాయుడు గుర్తుచేసుకున్నారు. ఈ ప్రాంత ప్రజలే తనను ఉదయగిరి నుంచి ఉపరాష్ట్రపతి స్థాయి వరకు తీసుకెళ్లారని అన్నారు. తన ఎదుగుదలలో ఈ ప్రాంత ప్రజల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఇక, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత పథకాలకు తాను వ్యతిరేకమని వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు వంటి పథకాల వల్ల ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థపై భారం పెరిగే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అయినా, గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలైనా ఉచిత పథకాలను నిలిపివేయాలని అభిప్రాయపడ్డారు. కానీ, ప్రజలకు ఉచితంగా అందించాల్సింది విద్య, వైద్యం, ఆరోగ్యం వంటి ప్రాథమిక సదుపాయాలని వెంకయ్య నాయుడు అన్నారు. పేదలకు మాత్రమే అవసరమైన సంక్షేమ పథకాలు అందేలా విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందితే వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని వెంకయ్య నాయుడు అన్నారు. దేశ ఆర్థిక, మౌలిక రంగాల్లో పురోగతి సాధిస్తూ అంతర్జాతీయ స్థాయిలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటోందని పేర్కొన్నారు భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు..

# ఇరాన్‌పై ట్రంప్ ఆర్థిక యుద్ధం!



**అమెరికా, ఇరాన్ యుద్ధంలో కొత్త అధ్యయం మొదలయ్యింది. ఇరాన్‌ను ఆయుధాలతో దెబ్బతీయడం కుదరని పని అని అమెరికాకు తెలిసొచ్చింది. దీంతో ఇక ఆర్థిక యుద్ధం మొదలు పెట్టింది. దీంట్లోనూ ప్రపంచ దేశాలను లాగే యత్నం చేస్తోంది. ఇరాన్‌తో సంబంధాలు పెట్టుకునే దేశాలపైనా ఆంక్షలు కొనసాగిస్తామని ట్రంప్ ప్రకటించారు. ఆయుధంతో పోరాటమైనా, ఆర్థిక పోరాటమైనా తన పంతమే నెగ్గాలన్నది ట్రంప్ వాదనగా ఉంది. నేను చెప్పినట్లు వినాలన్న ధోరణితో అమెరికా ఇప్పుడు ప్రపంచ దేశాలకు హెచ్చరికలు చేస్తోంది. ఈ క్రమంలో ఇరాన్‌పై మొన్నటి వరకు భౌతిక దాడులకు పాల్పడిన అమెరికా ఇప్పుడు రూటు మార్చింది.**

సరికొత్త ఆంక్షల పేరుతో టెహ్రాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని యోచిస్తున్నది. ఇందులో భాగంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెం ఇరాన్‌పై చరిత్రలోనే అత్యంత తీవ్రమైన ఆర్థిక ఆంక్షలను ప్రకటించారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌క్యాస్ట్' పేరుతో ఈ కొత్త ఆంక్షల ప్యాకేజీని ప్రకటించారు. కాగా, ఇరాన్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాలపై ప్రభావం చూపుతున్నది. పెరిగిన చమురు ధరలు జీవన వ్యయంపై ఆందోళనలను పెంచాయి. పెట్రోల్,డీజిల్ ధరలు ఏడాది క్రితం కంటే చాలా ఎక్కువగా ఉండంతో అమెరికాతో పాటు అన్ని దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. మరో వైపు ఇరాన్‌పై ఆంక్షలను ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు స్వాగతించారు. ఇరాన్ ఆర్థిక మూలాలను పూర్తిగా దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. టెహ్రాన్‌పై ఇది ఒక 'ఆర్థిక డి-డే' లాంటిదని హెచ్చరించారు. డిజిటల్ ఆస్తులు, టెక్నాలజీ, బంగారం, విమానయానం, నౌకా రవాణా వంటి కీలక రంగాలను ఈ ఆంక్షల పరిధిలోకి తీసుకొచ్చారు. ఇరాన్‌తో వ్యాపారం కొనసాగించే ఇతర దేశాలు, సంస్థలపై కూడా ద్వితీయ స్థాయి ఆంక్షలు విధించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీంతో పాటు ఇరాన్ చమురు ఆదాయం, ఆయుధాల సేకరణ, సైబర్ కార్యకలాపాలతో సంబంధం ఉన్న 60కి పైగా వ్యక్తులు, కంపెనీలు, నౌకలపై కూడా ఆంక్షలు విధించారు. ఇరాన్‌తో ఆర్థిక పోరులో ఇది చివరి అంకమని అమెరికా ప్రకటించింది. ఇరాన్‌తో సంబంధాలు తెంచుకోవాలని ప్రపంచ దేశాల నాయకులను కోరారు. మీరు మా వైపు ఉంటారా లేక మాకు వ్యతిరేకంగా ఉంటారా అని అల్టిమేటం జారీ చేశారు.

ఇప్పటికే ఇరాన్‌కు మద్దతు ఇస్తున్న సుమారు 60 సంస్థలు, విదేశీ నౌకలపై అమెరికా నిఘా పెట్టింది. సహకరించే ఇతర దేశాలకూ ఆంక్షల భయం ఉ ంటుందని తెలిపారు. ఇరాన్‌తో ఆర్థికంగా భాగస్వామ్యం వహించే ఏ దేశమైనా ఏకాకిగా మిగిలిపోతుందని బెసెంట్ తెలిపారు. ఇరాన్‌పై కొన్నినెలలుగా దాడులు చేసిన అమెరికా ఇప్పుడు ఆర్థికంగా వెన్నువిరిచే ప్రయత్నాలు మొదలుపెట్టింది. అంతర్జాతీయంగా ఇరాన్‌కున్న ఆర్థిక సంబంధాలను తెంచేయడమే లక్ష్యంగా అగ్రరాజ్యం కొత్త ఆంక్షలను ప్రకటించింది. టెహ్రాన్‌తో సంబంధాలు కొనసాగిస్తూ, నగదు అక్రమ చలామణిలో దానికి తోడ్పడే దేశాలను డాలరు వ్యవస్థ నుంచి దూరం చేస్తామని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ప్రకటించారు. దీనికి ఇరాన్ దీటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కోవడానికి తమ వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార చర్యలు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ పై అమెరికా ఆంక్షలు విధించడం కొత్తేం కాదు. ఇరాన్‌కు ప్రపంచంతో ఉన్న ఆర్థిక జీవనాధారాన్ని తెగ్గొట్టడమే తాజా ఆంక్షల లక్ష్యమని బెసెంట్ ప్రకటించారు. అయితే యూఎస్ నుంచి ఎదురయ్యే ఒత్తిడిని తమ వాణిజ్య భాగస్వాములు గట్టిగా వ్యతిరేకిస్తారని టెహ్రాన్ విశ్వాసం వ్యక్తంచేసింది. ఈ మేరకు ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ గాలిబఫ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు.

ఇతర దేశాలతో ఇరాన్‌కున్న సంబంధాలను తెగ్గొట్టే స్థితిలో అమెరికా లేదన్నారు. అమెరికన్ల ప్రగల్భాలను ఎవరూ నమ్మరు. అమెరికా ఆంక్షల ప్రకటనను పరిగణనలోకి తీసుకోబోమని మా వాణిజ్య భాగస్వాములు ఇప్పటికే మాకు సందేశాలు పంపారని పేర్కొన్నారు.యూఎస్ ప్రకటనపై ఇటు ఇరాన్ ప్రభుత్వం కూడా ఘాటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కొవడానికి మా వద్ద రెండేండ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార దాడులు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదనీజాదేహ్ మాట్లాడుతూ.. అమెరికా ఆంక్షలను ఎదుర్కొనేందుకు మేం సర్వసన్నద్ధంగా ఉన్నాం. శత్రువులు మాపై ఆర్థిక ఉగ్రవాద దాడికి పాల్పడాలని చూస్తున్నారు. కానీ, మా వద్ద కూడా తగిన సాధనాలు ఉన్నాయి. ఇకపై మాది కేవలం రక్షణెళి కాదు, శత్రువులు మా దాడి కోసం ఎదురుచూడాలని హెచ్చరించారు. అమెరికా ఆంక్షలను చైనా, రష్యా అంగీకరిం చలేదని, ఇతర దేశాలు కూడా ప్రతిఘటిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహసెన్ రెజాయ్ మరింత ఘాటుగా స్పందించారు. అమెరికాకు సహకరించే ఏ దేశమైనా 'భూకంపం లాంటి' ప్రతీకారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పొరుగు దేశాలు సహకరిస్తే పర్షియన్ గల్ఫ్ లేదా హార్ముజ్ జలసంధి నుంచి చుక్కనూనె కూడా బయటకు వెళ్లనివ్వబోమని తేల్చిచెప్పారు. మరోవైపు ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదానీజాదేహ్ కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు మరో ఓటమి తప్పదు. వాషింగ్టన్ విధించిన కొత్త ఆంక్షలను ఎదుర్కోవ డానికి మా వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉంది. ఇరాన్ ప్రజలు, దేశ అధికారుల సంకల్పాన్ని పరీక్షించడానికి వారు చేయగలిగిందంతా చేశారు. కానీ ప్రతిసారీ విఫలమయ్యారని యూఎస్‌కు కౌంటర్ ఇచ్చారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట 60 సంస్థలు, వ్యక్తులు, నౌకలపై అమెరికా ఆంక్షలు విధించింది. ఇరాన్ సైనిక కార్యకలాపాలు, పెట్రోలియం, పెట్రోకెమికల్ వాణిజ్యంతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ వాటిని ప్రకటించింది.

# తెలంగాణ మోడల్‌లో కులగణన

- జనగణనలో కులగణన విధానం సరిగా లేదు
- ప్రశ్నావళి మార్చేందుకు అఖిలపక్షం ఏర్పాటు
- ప్రధాని మోడీకి రాహుల్, ఖర్గేల లేఖ



**న్యూఢిల్లీ, ఆగస్టు 25 :** జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మంగళవారం ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీ, ఓబీసీ కులాల నమోదుకూ 'డ్రాప్-డౌన్ జాబితా' విధానాన్ని ఉపయోగించాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సూచించారు. తెలంగాణ (2024), బిహార్ (2022) సర్వేల్లో వాడిన కులాల జాబితా నమూనాలను ప్రధానికి పంపించారు. ప్రస్తుత గందరగోళ ప్రశ్నావళిని వెంటనే రద్దు చేసి, అన్ని పార్టీలు - నిపుణులతో చర్చించి ఓ కొత్త ప్రశ్నావళిని రూపొందిం చాలని ఖర్గే, రాహుల్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అంతం చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్రపన్నిందని, దీనిలో భాగంగానే కేంద్రానికి చెందిన వివిధ శాఖాల్లో ఖాళీగా ఉన్న 8.2లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడంలేదని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. మంత్రిత్వ శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టులపై మీడియా నివేదికను ఉటంకిస్తూ విమర్శలు సంధించారు. '2015లో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 4.21లక్షల ఉద్యోగాలు భర్తీకాకుండా ఉన్నాయి. 2024కు వాటి సంఖ్య 8.24 లక్షలకు చేరాయి. రైల్వేల్లో 2.40లక్షలు, కేంద్ర హోంశాఖ పరిధిలో 1.10 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉ ంది. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 5.1 లక్షల శాశ్వత ఉద్యోగాలను రద్దు చేశారు. ఇవికాక రక్షణ రంగంలో 2.41 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఖర్గే తెలిపారు. ఒప్పంద ఉద్యోగులు 19శాతం నుంచి 49శాతానికి పెరిగారని వెల్లడించారు. ఇది ఒక్క ఉపాధి సమస్య మాత్రమే కాదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన సామాజిక న్యాయం అంశం కూడా ఇమిడి ఉందని పేర్కొన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో యువ భారతీయుల జీవితాలను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. దేశంలో 15 నుంచి 29 ఏళ్ల వయసు గల 8.7 కోట్ల మంది యువత చదువులు, ఉపాధికి దూరమయ్యారని, వారికి ఎటువంటి నైపుణ్య శిక్షణలూ అందడంలేదన్నారు. నీతిఆయోగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగుల శాతం పెరిగిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంకా గాంధీ విమర్శించారు.

# అమెరికా చదువులపై విద్యార్థుల్లో అనాసక్తి

- ఉద్యోగార్థుల్లోనూ పెరుగుతున్న నిరాశ
- ట్రంప్ ఆంక్షలతో విసుగెత్తుతున్న భారతీయులు
- చదువుల కోసం వెళ్లేవారి సంఖ్య గణనీయంగా తగ్గుదల



**వాషింగ్టన్, ఆగస్టు 25 :** ట్రంప్ తీరుతో అమెరికాలో ఉంటున్న భారతీయులకు, అమెరికా వెళ్లాలనుకుంటున్న విద్యార్థులకు సైతం విసుగు వస్తోంది. పదేపదే ఏదో ఒక ఆంక్ష కారణంగా అక్కడి విశ్వవిద్యాలయాలు కూడా ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. భారతీ-య విద్యార్థుల రాక తగ్గిందని అక్కడి సంస్థలు ఆందోళన చెందు తున్నాయి. మాస్ డిపోర్టేషన్, అరెస్టులు, ఆంక్షలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వలసదారులపై విరుచుకుపడుతున్నారు. దీంతో ఆ దేశానికి వెళ్లాలనుకునే భారత విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. 'కామన్ యాప్' నివేదికల ప్రకారం.. 2024-25 విద్యా సంవత్సరంలో వివిధ అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో 3.63 లక్షల మందికి పైగా భారతీయ విద్యార్థులు చేరారు. ఇక 2025-26లో అమెరికా కళాశాలల్లో కోర్సులలో ప్రవేశం కోరే భారత విద్యార్థుల సంఖ్య 15శాతం పడిపోయింది. మరోవైపు 2026 సెమిస్టర్‌లో అమెరికా కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అంతర్జాతీయ విద్యార్థుల నమోదులో కూడా 1.1 లక్షల తగ్గుదల కనిపించింది. 2025-26లో ఈ సంఖ్య 11.69 లక్షలుగా అంచనా వేయగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 10.57 లక్షలకు చేరింది. కఠినమైన వీసా నిబంధనలు, చదువు పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాలపై అనిశ్చితి, సోషల్ మీడియా వెట్టింగ్ వంటి అంశాలే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. అయితే తాజా ఆంక్షల వార్తల కారణంగా అమెరికాలో ఉద్యోగం చేయాలన్న వారి సంఖ్య క్రమంగా తగ్గుతోంది. అలాగే అక్కడ చదువుకోవాలన్న ఆశను కూడా వదులుకుంటున్నారు. ఓపిటి నిబంధలను కఠినతరం చేయడం, వీసా ఫీజులు పెంచి నిబంధనలు మరింత క్లిష్టంగా మార్చడంతో భారతీయ విద్యార్థులు అమెరికావైపు చూసేందుకు ఇష్టపడడం లేదని సర్వేలు చెబుతున్నాయి. అమెరికా ఫస్ట్ నినాదంతో ట్రంప్ ఊగిపోతున్నాడు. అమెరికన్లకే శిక్షణ ఇవ్వాలని అక్కడి టెక్కీ సంస్థలపై ఒత్తిడి పెంచుతున్నారు. హెచ్-1బి వీసాల పై ట్రంప్ ప్రభుత్వం విధించిన కొత్త రుసుమును అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సమర్థించారు. కంపెనీలు విదేశీ ఉద్యోగులను తీసుకోకుండా.. అమెరికన్లను నియమించుకోవాలని సూచించారు. వారికి మెరుగైన శిక్షణ ఇవ్వాలన్నారు.

# ఇక పైలట్లకూ డోపింగ్ టెస్ట్‌లు



- మాదక ద్రవ్యాలు వినియోగంచకుండా ఆంక్షలు
- టెస్ట్ వ్యవహారాలను పరిశీలిస్తున్న డిజిసి
- కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ, ఆగస్టు 25 :** ఇకపై ఏడాదికి ఒక్కసారైనా విమాన పైలట్లకు డోప్ టెస్టులునిర్వహించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. పైలట్లు మాదకద్రవ్యాల, మత్తు పదార్థాలు ఉపయోగించకుండా అరికట్టేందుకు, భవిష్యత్తులో కఠినమైన నిబంధనలు తెచ్చేందుకు డీజీసీఏ ప్రస్తుతం విమానయాన సంస్థలతో చర్చలు జరుపుతోందని చెప్పు కొచ్చారు. ప్రస్తుతం మొత్తం పైలట్ల సంఖ్యలో 10 శాతం మందికి మాత్రమే డోప్ టెస్టులు నిర్వహించాలనే నిబంధన అమల్లో ఉందని చెప్పారు. ఏడాదిలో ఒకసారి ప్రతి పైలట్‌కూ పరీక్ష నిర్వహించేలా దీనిని మార్పు చేయాలనే అంశాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ పరిశీలిస్తోందన్నారు. భద్రత, నిర్వహణ పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన ప్రస్తుత నిబంధనలను మరింత కఠినం చేసే మార్గాలపైనా డీజీసీఏ అధ్యయనం చేస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా పుకెట్-దిల్లీ విమాన ఘటనపై మాట్లాడుతూ.. దీనిపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేస్తోందన్నారు. విమానంలోని పైలెట్ డేటా రికార్డర్ దర్యాప్తు సంస్థ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. థాయ్‌లాండ్ నుంచి దిల్లీకి వస్తున్న విమానం ఆగస్టు 4న తీవ్ర కుదుపులకు లోనైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 17 మంది గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం పైలట్లు ఇద్దరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. తొలి పరీక్షలో పైలట్-ఇన్- కమాండ్‌కు పాజిటివ్ వచ్చింది. దీని తర్వాత సైకోయాక్టివ్ పరీక్ష నిర్వహించగా.. గంజాయి సేవించినట్లు నిర్ధరణ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు జరుపుతోందని పేర్కొన్నారు. విమానం డేటా రికార్డర్లు, ఇతర భాగాలు సురక్షితంగా ఉన్నందున, త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం పైలట్ నెట్‌వర్క్‌లో కేవలం పదిశాతం మందికి మాత్రమే రాండమ్‌గా డోప్ టెస్టులు నిర్వహిస్తున్నారని రామ్మోహన్ వెల్లడించారు. ప్రతీ పైలట్‌కు సంవత్సరంలో కనీసం ఒక్కసారైనా రాండమ్‌గా పరీక్ష నిర్వహించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలి స్తోందని అన్నారు. విమాన ప్రయాణికుల భద్రత అత్యంత ముఖ్యమైనదని చెప్పారు. విమాన సంస్థల ఆపరేషనల్ ప్ర భావం కూడా దెబ్బతినకుండా ఈ రెండింటి మధ్య సమతుల్యత పాటిస్తామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# భవిష్యత్ తరానికి బాధ్యతలు అప్పగించాల్సి ఉంది

- గడ్కరీ వ్యాఖ్యలతో రాజకీయ కలకలం
- కేంద్రంలో కొత్త తరానికి అవకాశం ?



**న్యూఢిల్లీ, ఆగస్టు 25 :** కేంద్ర మంత్రిమండలిలో మార్పులు చేర్పులపై గత కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న వేళ కేంద్రమంత్రని నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు రాజకీయకాకను రేపుతున్నాయి. యువతరానికి బాధ్యతలు అప్పగించాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరానికి బాధ్యతలు అప్పగించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ మేరకు మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గడ్కరీ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. నేను చేయాలనుకున్నంత కాలం పనిచేశాను. ప్రస్తుతం నేను మునుపటిలా పనిచేయలేకపోతున్నా. ప్రజాపనుల్లో ప్రమేయం తగ్గిపోయింది. ఆ పనిని కొత్త తరాలకు అప్పగించాలి. కొత్తవారికి సీనియర్లు మార్గనిర్దేశం చేస్తున్నారు. నేను గత 30 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నాను. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. అవార్డులూ అందుకున్నాను అని గడ్కరీ గుర్తుచేసుకున్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. భవిష్యత్‌లో అభివృద్ధి పనుల సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. మహారాష్ట్రలో ప్రతి ఆదివాసీ గ్రామానికి విద్యుత్ సదు-పాయాన్ని కల్పించడమే తన లక్ష్యమన్నారు. త్వరలోనే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగనున్నట్లు కేంద్రమంత్రి రామ్‌దాస్ ఆఠవాలే వెల్లడించిన సంగతి తెలిసిందే. భాజపా, మిత్రపక్షమైన ఎన్‌సీపీకి చెందిన కొత్త వారిని మంత్రివర్గంలోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. సంస్థాగతంగానూ భాజపాలో భారీ మార్పులు జరిగిన సంగతి తెలిసిందే. మరోవైపు.. 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న నితిన్ గడ్కరీ ఆ విషయంలో విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ20 పెట్రోల్‌తో తన కుటుంబం లబ్ది పొందుతోందంటూ పలువురు నెటిజన్లు ఆన్‌లైన్‌లో డీప్‌ఫేక్ వీడియోలు, పోస్టులు పెడుతున్నారని బాంబే హైకోర్టును కూడా ఆశ్రయించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వార్తల వేళ గడ్కరీ మాటలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ.. దాదాపు మూడు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్నానని గుర్తు చేసుకున్నారు. గతంలో పార్టీ, ప్రభుత్వం కోసం విస్తృతంగా పని చేశానని.. ఇప్పుడు తన చురుకైన పాత్రను క్రమంగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు బాధ్యతలు అప్పగించి, వారు పని చేసే అవకాశాన్ని కల్పించాలన్న అభిప్రాయాన్నీ ఆయన వ్యక్తం చేశారు. ఇకపై తీవ్రమైన పాలనాపరమైన ఒత్తిళ్ల కంటే సామాజిక సంక్షేమం, గిరిజన ప్రాంతాలు, రైతుల శ్రేయస్సుపైనే దృష్టి సారిస్తానంటూ నితిన్ గడ్కరీ సంకేతాలు ఇచ్చారు. మహారాష్ట్రలో ఏ గిరిజన గ్రామమూ విద్యుత్ సౌకర్యానికి దూరంగా ఉండకూడదన్న లక్ష్యాన్నీ గడ్కరీ ప్రస్తావించారు. 'చేసినంత కాలం చేశాను.. ఇప్పుడు కొత్త తరానికి అవకాశం ఇవ్వాలి' అని అన్నారు. గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు బీజేపీలో జరుగుతున్న తరాల మార్పుపై మరోసారి చర్చకు దారితీశాయి. ఇటీవల పార్టీ సంస్థాగత స్థాయిలో చోటుచేసుకున్న మార్పుల నేపథ్యంలో కేంద్ర మంత్రి తాజా వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.



## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**దుబ్బాక,ఆగస్టు 25: (జనం వార్త) :** దుబ్బాక మండలం పరిధిలోని గంభీర్ పూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాణాల సునంద శ్రీనివాస్. ఉప సర్పంచ్ బైండ్ల బాలరాజ్. పంచాయతీ సెక్రెటరీ మల్లారెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ గారి శ్రీనివాస్ రెడ్డి. చేపూరి నర్సింలు గౌడ్. వార్డ్ మెంబర్లు ఆశనుల్లా దేవా గౌడ్. మ్యాదరి స్వామి. లచ్చ గారు నరసింహారెడ్డి. పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా, సులభంగా ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం,గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు,అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ సెయింట్స్ మోడల్ హై స్కూల్‌లో ఘనంగా ఓనం ఉత్సవాలు

**బిజినపల్లి,ఆగస్టు25(జనం వార్త ):** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలోని ఆల్ సెయింట్స్ మోడల్ హై స్కూల్‌లో మంగళవారం ఓనం ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం జోసెఫ్, రీతా మాట్లాడుతూ.. ఓనం పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జోసెఫ్ ఓనం పండుగకు సంబంధించిన పురాణ గాథను విద్యార్థులకు వివరించారు. మహాబలి చక్రవర్తి దయగల, న్యాయవంతమైన రాజుగా ప్రజలను సమానంగా, సంతోషంగా పాలించారని, విష్ణుమూర్తి వామన అవతారంలో వచ్చి మూడు అడుగుల స్థలం కోరిన కథను వివరించారు. మహాబలి భక్తికి మెచ్చిన విష్ణుమూర్తి ఏడాదికి ఒకసారి ప్రజలను చూసేందుకు వచ్చే వరం ఇచ్చారని, మహాబలి తిరిగి వచ్చే రోజునే ఓనం పండుగగా జరుపుకుంటారని తెలిపారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆటపాటలతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు పూలతో అందమైన అత్తపూకలం రూపొందించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## వట్టెం గ్రామంలో శ్రీ పోచమ్మ అమ్మవారి దేవాలయం నిర్మాణం కోసం ఊరేగింపు విజయ యాత్ర

**బిజినపల్లి,వట్టెం ఆగస్టు 25(జనం వార్త ):** వట్టెం గ్రామ ప్రజలందరికీ, హిందూ బంధువులందరికీ తెలియజేయడం ఏమనగా శ్రీ పోచమ్మ అమ్మవార్ల నూతన విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం పోచమ్మ ఆలయం వద్ద నుండి ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు . మన గ్రామ ప్రజలందరూ రేపు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమన్ని ఐకమత్యంతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము.

## బయటికొచ్చిన వీడియోలు కొన్ని మాత్రమే

### జోగి రమేశ్ కోడలు మేఘన



**అమరావతి, ఆగస్ట్ 25 :** మాజీ మంత్రి జోగి రమేశ్ తనపై చేసిన వ్యాఖ్యలు బాధ కలిగిం చాయని ఆయన కోడలు మేఘ న ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కు టుంబ కలహాలపై మాట్లాడా రు. "జోగి రమేశ్ దంపతులనే సొంత అమ్మానాన్న అనుకు న్నా. కానీ, కొడుకు సమస్య ఏంటో తెలిసి కూడా మా అత్తగారు పెళ్లి చేశారు. ఆమె నాకు పెట్టింది గోరుముద్దలు కాదు.. విషపు ముద్దలు. నాకు గోరు ముద్దలు తినిపించారని జోగి రమేష్ చెప్పారు.. నిజంగా ప్రేమ చూపిస్తే నాకు సమస్య వచ్చేది కాదు. భార్యాభర్తల సమస్యను పరిష్కరించకుండా వివాదం సృష్టించారు. అదనపు కట్నం తెస్తేనే నువ్వు హ్యాపీగా ఉంటావు అని మా అత్త అన్నారు. నా పుట్టింటి వారికి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు .. పూర్తిగా బిజినెస్ ఫ్యామిలీ. పెళ్లికి ముందు వాళ్లు హిందువులు అని చెప్పారు. పెళ్లి అయ్యాక తెలిసింది వాళ్లు క్రైస్తవులు అని. ఇంట్లో అసలు హిందువుల పూజలు జరిగేవి కావు. క్రైస్తవం పాటించడం తప్పుకాదు.. కానీ, దాచి పెట్టి పెళ్లి చేయడం తప్పు. మా అత్తగారు హిందూ దేవుళ్లపై అభ్యంతరకరంగా మాట్లాడేవారు. మా అత్తింట్లో బైబిల్ చదివినా నేను పట్టించుకోలేదు. జోగి రమేశ్ వాళ్ల ఇంట్లో అసలు పూజ గదే లేదు. నా దగ్గర ఉన్న ఆధారాలు అన్నీ పోలీసులకు అందజేశా. ఎఫ్ఐఆర్‌లోని ప్రతి ఆరోపణకు నా వద్ద ఆధారాలు ఉన్నాయి. సమయం వచ్చినప్పుడు వాటిని మీ ముందు ఉంచుతాను. నన్ను ఏవిధంగా ఇబ్బందులకు గురిచేశారో బయటికి వచ్చిన వీడియోలు కొన్ని మాత్రమే. సరైన సమయంలో అన్నీ బయటపెడతా. నాకు న్యాయం కావాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వద్దకు వెళ్లిన మాట వాస్తవమే. ఆయన .. నా మేలు కోరి మంచి సూచనలు చేశారు. సమస్య పరిష్కరిస్తానని చెప్పారు. మేం ఫిర్యాదు చేసేందుకు సీపీ వద్దకు వెళితే.. కేసు పెట్టవద్దని మా లాయర్‌తో మధ్యవర్తిత్వం జరిపారు. ఆ తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి వద్ద సెటిల్ చేసుకుందామని చెప్పారు. నేనున్నాను న్యాయం చేస్తా.. రాజీ చేసుకోవాలని సజ్జల సూచించారు.

# శరవేగంగా క్వాంటమ్ వ్యాలీ పనులు

- ప్రత్యేక పరిస్థితులు కల్పించేలా నిర్మాణాలు
- అమరావతి నిర్మాణాలను పరిశీలించిన మంత్రి నారాయణ





**అమరావతి, ఆగస్ట్ 25 :** క్వాంటం వ్యాలీ భవనాన్ని డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు. మెకానికల్, ఎలక్ట్రికల్ , ప్లంబింగ్ వంటి పనులు రాబోయే ఒకటి నుంచి రెండు నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నామన్నారు. ఐబిఎం ఎంఇపి పనులు చేపట్టేందుకు భవనాన్ని సెప్టెంబర్ 15న అప్పగిస్తామని తెలిపారు. ఏపీ రాజధాని అమరావతిలో మంత్రి పొంగూరు నారాయణ పర్యటించారు. క్వాంటం వ్యాలీ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి.. పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం టెక్నాలజీకి నాలెడ్జ్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో 'క్వాంటం వ్యాలీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌ను ఐటీ, ఐటీఈఎస్ రంగాల్లో అభివృద్ధి చేసిన విధంగానే క్వాంటం కంప్యూటింగ్ రంగాన్ని ప్రోత్సహించాలన్నదే తమ ఉద్దేశమన్నారు. ఐబిఎం, టిసిఎస్ తదితర సంస్థల భాగస్వామ్యంతో క్వాంటం ల్యాబ్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. 45,216 చదరపు అడుగుల్లో క్వాంటం వ్యాలీ భవనాన్ని నిర్మాణం చేస్తున్నామన్నారు. భవనం ప్రధాన నిర్మాణ పనుల్లో ఎక్కువ భాగం పూర్తయిందని.. క్వాంటం ల్యాబ్‌లో 'రూమ్ వితిన్ రూమ్' ప్రత్యేక డిజైన్‌ను ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. బయటి శబ్దాలు, ట్రాఫిక్ శబ్దాలు ల్యాబ్‌ను ప్రభావితం చేయకుండా ప్రత్యేక శబ్ద నియంత్రణ సాంకేతికతను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. క్వాంటం చిప్‌లను సుమారు మైనస్ 273 డిగ్రీల సెల్సియస్ వద్ద చల్లబరచడానికి హీలియం కంప్రెసర్లు, క్రయోజెనిక్ డైల్యూషన్ రిఫ్రిజిరేటర్లను ఉపయోగించనున్నట్లు తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం డ్యూయల్ యాక్టివ్ ఫీడర్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విద్యుత్ గ్రిడ్ నుంచి వచ్చే హార్మోనిక్స్, శబ్దాలను ఫిల్టర్ చేయడానికి ఐ13 రేటెడ్ ఐసోలేషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తున్నామన్నారు. క్వాంటం ల్యాబ్ పక్కన మొత్తం 50 ఎకరాల్లో రెండు భారీ టవర్లను నిర్మించనున్నట్లు చెప్పారు. రెండు టవర్లను ఒక్కొక్కటి 48 అంతస్తుల మేర సుమారు 202 మీటర్ల ఎత్తులో నిర్మించనున్నట్లు తెలిపారు. మొత్తం విస్తీర్ణం సుమారు 37 లక్షల చదరపు అడుగుల్లో రెండు టవర్లను నిర్మిస్తామన్నారు. ఈ టవర్లలో స్టార్టప్‌లు, డెవలప్‌మెంట్ సంస్థలు, వివిధ టెక్నాలజీ కంపెనీలకు స్థలాన్ని కేటాయించనున్నట్లు చెప్పారు. హ్త÷దరాబాద్ సైబర్ టవర్స్ తరహాలో మరింత మెరుగైన క్వాంటం టెక్నాలజీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా టవర్ల డిజైన్లను పరిశీలించి తుది రూపం ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేశ్ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టును వ్యక్తిగతంగా కూడా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తా మన్నారు. స్టార్టప్‌లు, పరిశ్రమలను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచస్థాయి క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. క్వాంటం టెక్నాలజీ ఇంకా కొత్తదే కావడంతో ఎర్లీ బర్డ్ అడ్వాంటేజ్‌ను ఆంధ్రప్రదేశ్ తీసుకునే ప్రయత్నం చేస్తోందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# శ్రీశైలం వడ్డెర సత్రంలో దారుణం

- ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్య
- నెలరోజులుగా సత్రంలోనే ఉండడంపై అనుమానాలు
- దర్యాప్తు చేపట్టిన స్థానిక పోలీసులు



**నంద్యాల,ఆగస్టు 25 :** శ్రీశైలంలో విషాద ఘటన చోటు చేసుకుంది. శ్రీశైలం వడ్డెర అన్నదాన సత్రంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. గత 3 రోజులుగా రూమ్ నుంచి బయటకు రాకపోవడంతో పాటు దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన సత్రం నిర్వాహకులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని తలుపులు తెరచి చూడగా బాత్రూమ్‌లో ముగ్గురు మహిళలు, ఫ్యాన్‌కు ఇద్దరు పురుషులు ఉరివేసుకొని కనిపించారు. మృతులు సుధాకర్(36), గోగుల ఆదిలక్ష్మి(50), మల్లేశ్వరి(45), శ్రీదేవి(33), మణికంఠ(15)గా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక ఇబ్బందులే ఆత్మహత్యకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు. శ్రీశైలం వడ్డెర సత్రంలో సంఘటనా స్థలాన్ని ఆలయ ఈవో శ్రీనివాసరావు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు, ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్ పరిశీలించారు. సుధాకర్ కుటుంబ సభ్యులు.. గత నెల 28వ తేదీన శ్రీశైలం వడ్డెర సత్రం రూమ్ నెంబర్ 11లో రూ. 800 చెల్లించి అద్దెకు తీసుకున్నారు. రెండు రోజుల తర్వాత ఖాళీ చేయాలని సత్రం నిర్వాహకులు చెప్పినప్పటికీ.. అనారోగ్యంతో వచ్చామని, మరికొద్ది రోజులు ఉండి పూజలు చేయించుకుంటామని సుధాకర్ చెప్పినట్లు సమాచారం. రోజుకు 800 రూపాయలు చెల్లిస్తూ వడ్డెర సత్రంలోనే సుధాకర్ కుటుంబ సభ్యులు ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. మృతులు సత్యసాయి జిల్లా బత్తలపల్లి గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. ఐదుగురి మృతదేహాలను కిందకు దించిన శ్రీశైలం పోలీసులు.. శవ పరీక్షల కోసం సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వడ్డెర సత్రం యాజమాన్యం.. యాత్రికులకు నెల రోజులపాటు రూమును ఎందుకు అద్దెకు ఇచ్చారనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. మృతిచెందిన వ్యక్తులు శ్రీశైలంలో నెల రోజులపాటు ఎందుకు ఉన్నారనే కోణంలోనూ విచారణ చేపట్టారు.

### ఏనుగుల సంరక్షణకు ఇండోనేసియాతో

# వంతారా భాగస్వామ్యం



**జకర్తా:** రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ స్థాపించిన వంతారా.. ఏనుగుల సంరక్షణలో మరో ముందుడుగు వేసింది. ఇండోనేసియాలో ఏనుగుల ఆరోగ్యం, వాటి సంరక్షణ కోసం అక్కడి అటవీ మంత్రిత్వ శాఖతో కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఏనుగుల కోసం ఇండోనేసియా వ్యాప్తంగా 10 'హాస్పిటల్స్ ఆన్ వీల్స్' ఏర్పాటు చేయనున్నారు. వే కంబస్ ఎలిఫెంట్ హాస్పిటల్‌ను అత్యాధునిక సాంకేతికత, పరికరాలతో పూర్తిస్థాయి చికిత్సా కేంద్రంగా ఆధునికీకరించనున్నారు. దీనిద్వారా మనుషుల సంరక్షణలో ఉన్న 62 సుమత్రన్ ఏనుగులతో పాటు పరిసరాల్లోని మరో 100 అటవీ ఏనుగులకు ఉపయోగపడుతుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఏనుగుల సంరక్షకులు, పశువైద్యులు, వన్యప్రాణి నిర్వహణ అధికారులకు వంతారా ప్రత్యేక శిక్షణ అందించనుంది. వన్యప్రాణుల ఆరోగ్యం, బ్రీడింగ్, సంరక్షణ, పునరా వాసం, క్షేత్రస్థాయి పరిశోధనల్లో వంతార సాంకేతికతను, నైపుణ్యాన్ని అందించనుంది. ఇండోనేషియాకు చెందిన ప్రముఖ వన్యప్రాణి సంస్థ పీటీ ఫౌనా ల్యాండ్ గ్రూప్‌తో కలిసి వంతారా పనిచేయనుంది. దీనిపై ఇండోనేసియా అటవీ శాఖ మంత్రి రాజా జులి ఆంటోని మాట్లాడుతూ.. వన్యప్రాణు ల సంరక్షణ తమ బాధ్యత అన్నారు. వంతారా అనుభవం, నై పుణ్యం ద్వారా ఇస్తున్న మద్దతుతో మా వన్యప్రాణుల ఆరోగ్యం, సంరక్షణను మరింత బలోపేతం చేసకుంటామని తెలిపారు. వన్యప్రాణుల ఆరోగ్యం, సంరక్షణకు తమ అనుభవాన్ని పంచుకోవడంతో పాటు, ఇండోనేసియా నుంచి ఏనుగుల పరిరక్షణ కోసం జరుగుతున్న కృషిని నేర్చుకుంటామని వంతారా సీఈఓ వివాన్ కరానీ తెలిపారు. జీవవైవిధ్యానికి ఇండోనేషియా నిలయం, భవిష్యత్ తరాల కోసం ఈ వారసత్వాన్ని పరిరక్షించడంలో ఆ దేశానికి మద్దతు ఇవ్వడం వంతారా గౌరవం దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ భాగస్వామ్యం స్థానిక సామర్థ్యాన్ని, వన్యప్రాణుల మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుందని ఫౌనాల్యాండ్ సీఈఓ డానీ గునలెన్ అన్నారు.




## హెచ్1ఎన్1పై భయాందోళన వద్దు

### అందులో కొత్త రకాలు రాలేదు : నిపుణులు

దేశ రాజధాని, ఉత్తరాదిలోని కొన్ని ప్రాంతాల్లో ఇటీవలి కాలంలో హెచ్1ఎన్1 ఇన్‌ఫ్లుయెంజా కేసులు పెరిగినా ఆ వైరస్ విస్తృత రూపం దాలుస్తున్న దాఖలాలు మాత్రం లేవని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యపరమైన ముప్పు ఎక్కువగా ఉన్నవారు ఫ్లూ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నా రు. హెచ్1ఎన్1 అనేది మనకు తెలిసిన ఇన్‌ఫ్లుయెంజా రకమే గానీ కొత్త వైరస్ కాదని, ఇది ప్రమాదకరంగా రూపాంతరం చెందుతున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) విశ్రాంత ప్రధాన శాస్త్రవేత్త, ఐసీఎంఆర్ విశ్రాంత డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య స్వామినాథన్ 'పీటీఐ' వార్తాసంస్థకు చెప్పారు. "వర్షాకాలం, శీతాకాలంలో కేసులు ఎలా ఉంటాయో ప్రస్తుత పరిస్థితి అలాగే ఉంది. తగినంత విశ్రాంతి, ద్రవాలు, చికిత్స తీసుకోవడం ద్వారా చాలామంది కోలుకుంటున్నారు. వయోవృద్ధులు, గర్భిణులు, తీవ్ర అనారోగ్య సమస్యలున్నవారు, పిల్లలు.. అందునా ఐదేళ్ల లోపువారిలో మాత్రం సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. శ్వాస ఆడకపోవడం, పెదాలు/గోళ్లు నీలిరంగులోకి మారడం, తినలేకపోవ డం, తాగలేకపోవడం, స్పృహలో లేకపోవడం, వాంతులు, పిల్లల్లో అసాధారణ కోపం వస్తుండటం వంటి సందర్భాల్లో వైద్యపరంగా తక్షణం దృష్టి సారించాలి" అని చెప్పారు. వర్షాలు తగ్గగానే దిల్లీలో స్వైన్‌ఫ్లూ కేసులూ త్వరలో తగ్గిపోతాయని ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియా అంచనా వేశారు. జ్వరం, దగ్గు, తలనొప్పి, ఒళ్లునొప్పులతో బాధపడుతున్నవారు వైద్యుల్ని సంప్రదించాలని ప్రజారోగ్య నిపుణుడు డాక్టర్ చంద్రకాంత్ లహారియా తెలిపారు.



## బిహార్‌లో ఉద్రిక్తత

### పోలీసులు, విద్యార్థుల మధ్య ఘర్షణ

బిహార్‌లో విద్యార్థుల నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) 70వ పరీక్షలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ.. దానిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది విద్యార్థులు రోడ్డెక్కారు. పట్నాలోని గాంధీ మైదాన్ నుంచి సీఎం సమ్రాట్ చౌధరీ నివాసం వైపు ర్యాలీ చేపట్టారు. బారికేడ్లను దూకిన విద్యార్థులను పోలీసులు నిలువరించేందుకు యత్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. జల ఫిరంగులను ప్రయోగించారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు. పోటీ పరీక్షలు, నియామకాలకు సంబంధించిన వివిధ డిమాండ్లపై పట్నాలో విద్యార్థులు, ఉద్యోగార్థులు కొన్ని రోజులుగా నిరసనలు కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ ర్యాలీ నిర్వహించారు. సంబంధిత డిమాండ్లపై సోమవారమే విద్యార్థి ప్రతినిధులతో అధికారులు చర్చలు జరిపారు. అయితే.. ముఖ్యమంత్రి లేదా విద్యాశాఖ మంత్రితో చర్చలకు అనుమతించాలని విద్యార్థి ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిణామాల నడుమ.. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు 'విద్యార్థి సహయోగ శిబిరం' పేరుతో నెలవారీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. ప్రతి నెలా నాలుగో మంగళవారం విద్యాసంస్థల్లో ఈ శిబిరాలను నిర్వహిస్తామని, విద్యార్థులు తమ సమస్యలను అధికారులకు నేరుగా తెలియజేసే అవకాశం లభిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. అదేవిధంగా 1100 హెల్ప్‌లైన్ నంబరు ద్వారా ఫిర్యాదులను నమోదు చేయొచ్చని తెలిపారు.



## మౌలిక వసతులు కల్పించాలని జోనల్ కమిషనర్‌కు వినతి

### డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి మామిడి జంగారెడ్డి

**నాగారం,ఆగస్టు 25 (జనంవార్త) :** నాగారం డివిజన్ లో మౌలిక వసతులను కల్పించాలని జోనల్ కమిషనర్ రాధిక గుప్తాకు బిజెపి నాగారం డివిజన్ ప్రధాన కార్యదర్శి మామిడి జంగారెడ్డి వినతిపత్రం అందజేశారు. మంగళ వారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, వీధిదీపాలు, నాగారం దమ్మాయిగూడ ప్రధాన రహదారి,యూటర్న్ తదితర సమస్యలను జోనల్ కమిషనర్ రాధికా గుప్త దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తడిసిన సూర్యశేఖర్ రెడ్డి, డివిజన్ కార్యదర్శి సురేందర్ రెడ్డి,సుర్వి రాజుగౌడ్,మధురానగర్ కాలనీ అధ్యక్షులు జీవీ నారాయణ, అసోసియేషన్ సభ్యులు దోనేపూడి రమేశ్, మనోహర్,జ్యోతి నగర్ కాలనీ అధ్యక్షులు వెంకటరత్నం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.




# కెపిహెచ్‌బి హాస్టళ్లలో అసాంఘీక కార్యకలాపాలు

- హాస్టళ్లు అంటేనే భయపడుతున్న స్థానికులు
- అర్ధరాత్రి రోడ్ల పైనే పుట్టిన రోజు వేడుకలు
- అర్ధరాత్రి మద్యం మత్తులో రోడ్లపైనే యువతీ యువకులు
- గంజాయి సేవిస్తూ పోలీసులకు పట్టుబడ్డ యువకులు
- హాస్టల్లో విచ్చలవిడిగా గంజాయి
- హాస్టళ్లతో ఇబ్బందులు పడుతున్న స్థానిక ప్రజలు

**కెపిహెచ్ బి కాలనీ హాస్టల్లో నివాసం ఉంటున్న యువతీ యువకుల విచ్చలవిడి ప్రవర్తన వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న యువతీ యువకుల హాస్టల్లపై పోలీసుల నిఘా కరువైంది. దీంతో యువత యువకులు అర్ధరాత్రి దాటిందంటే రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతూ స్థానిక ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన స్థానికలపై మద్యం మత్తులో ఉంటున్న యువతీ యువకులను దాడులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. కేపీహెచ్ బి కాలనీలోని హాస్టళ్ల సృష్టిస్తున్న సమస్యపై జనం వార్త ప్రత్యేక కథనం**

**కూకట్‌పల్లి, ఆగస్టు 25, (జనం వార్త):** కెపిహెచ్‌బి కాలనీలోని హాస్టళ్ల వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హాస్టల్ లో ఉంటున్న యువతి యువకులపై నియంత్రణ లేకపోవడంతో యువతి యువకులు అర్ధరాత్రి వరకు రోడ్లపై సంచరిస్తూ స్థానిక ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తునట్లు తెలుస్తోంది. పోలీసుల నిఘా లోపంతో యువతి యువకులు అర్ధరాత్రి వరకు రోడ్ల పైన కాలక్షేపం చేస్తూ ఇతరులకు ఇబ్బందులను సృష్టిస్తున్నారని, ఇదేమని అడిగిన స్థానికులపైహామీ జీవితం మా ఇష్టం అంటూ మాటలతో ఎదురు దాడులు దిగుతుండడంతో స్థానికులు కలగజేసుకోవడానికి వెనకడుగు వేస్తున్నారు. స్థానిక కాలని పెద్దలు కొందరు యువకులను గట్టిగా మందలిస్తే యువకులు దాడులకు దిగుతున్నారని స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అర్ధరాత్రి వేళ పుట్టినరోజు వేడుకలంటూ యువకులు చేసే హడావుడి అంతా ఇంతా కాదని టపాకాయలు కాలుస్తూ స్థానికులకు నిద్ర భంగం చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అడిగే వారే లేరన్న ధైర్యంతోయువతి యువకులుహా విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారన్నారు.హా గత కొన్ని సంవత్సరాలుగా అధికారులకు ఈ సమస్యపై ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదనిహాకాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సమస్యను పోలీసు ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు కాలనీ వాసులు పేర్కొంటున్నారు. హాస్టల్ అసోసియేషన్ నాయకులు ఇస్తున్న మామూళ్లకు అలవాటు పడిన పోలీసులు ఆ పక్కకె రావడం లేదనే విమర్శలు స్థానికంగా వినిపిస్తున్నాయి. రాత్రి పది దాటిందంటే రోడ్డుపక్కల చీకటి ప్రదేశాలలో యువతీ యువకులు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని పలుమార్లు కాలనీ పెద్దలు హెచ్చరించిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. కాలనీ యువతి యువకుల మితిమీరిన ఆగడాలు సమీపంలోని పార్కులను సైతం కలుషితం చేయడంతో ఆ పార్కుల్లోకి స్థానికులు వెళ్లడానికి జంకుతున్నారన్నారు. ఈ పరిస్థితిని గమనించిన పార్కు నిర్వాహకులు పార్కులోకి ప్రేమికులు రావద్దంటూ బోర్డులు పెట్టిన సంఘటనలు కూడా ఉన్నాయి. 100 గజాల స్థలంలో 6 నుండి 7 భవన నిర్మాణం చేసి అధిక మొత్తంలో అద్దెలకు ఆశపడి హాస్టళ్లకు అద్దె కు ఇస్తున్నారని, దీంతో స్థానికంగా ఉన్న కాలనీవాసుల మౌలిక వసతుల ఏర్పాటులో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.హాహాస్టల్లో వల్ల ఈ కాలనీలో జనాభా అధికంగా ఉండడం వల్ల మంచినీరు, మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తమవుతున్నాయి. కాలనీలో రోజు ఎక్కడో అక్కడ మురుగునీరు రోడ్లపై పొంగిపొర్లుతున్నాయి. హాస్టల్లో కోసమే ప్రత్యేకంగా నిర్మిస్తున్న ఈ భవనాలలో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంతో రోడ్ల పైననే యువకులు ద్విచక్ర వాహనాలను పార్క్ చేయడంతో ఆ కాలనీలో నివసిస్తున్న వారికి అత్యవసర వైద్యం అవసరమైతే అంబులెన్స్ రాలేని పరిస్థితి నెలకొంది.




## అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాలుగా హాస్టళ్లు

హాస్టల్ నిర్వాహకులు వ్యాపారమే లక్ష్యంగాహా యువతి యువకుల ఆకృత్యాలను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో యువతి య-ువకులు హాస్టళ్లలో గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం. గత నాలుగు రోజుల క్రితం కెపిహెచ్ బి పోలీసుల ఆకస్మిక తనిఖీలలో ఓ హాస్టల్ లో యువకులు గంజాయి సేవిస్తూ పట్టుబడ్డారు. పోలీసులు వారిని రిమాండ్ కు తరలించారు. యువతి యువకులు విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ అర్ధరాత్రి రోడ్లపై వీరంగం సృష్టిస్తున్నారని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యువకులు గంజాయి సేవించడంతోపాటు అర్ధరాత్రి రోడ్లపై వెళ్తున్న వాహనదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తెలుస్తుంది. గత 15 రోజుల క్రితం అర్ధరాత్రి ఓ వాహనదారుడుపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన ధనలక్ష్మి సెంటర్ లో చోటుచేసుకుంది. హాస్టల్ లపై ప్రభుత్వ నిఘా లేక పన్నులు విధించకపోవడంతో అధిక ఆదాయానికి ఆశపడుతున్న చాలా మంది హాస్టళ్లు పెట్టడానికి మొగ్గు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీటిపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.



### ప్రతి రోజు రాత్రి నిద్ర భంగమే : గుణవతి స్థానికురాలు



హాస్టల్లో ఉంటున్న యువతి యువకుల వల్ల మాకు ప్రశాంతత కరువైంది. పుట్టినరోజు వేడుకల పేర్లతో అర్ధరాత్రి 12 గంటల నుండి యువతి యువకులు రోడ్లపై విచ్చలవిడిగా ప్రవర్తించడంతో పాటు అల్లరి చేస్తున్నారు. దీంతో స్థానికంగా ఉండే వాళ్లకు నిద్ర కరువైంది. యువతి యువకుల విచ్చలవిడితనం పెరిగిపోయింది. హాస్టల్ నిర్వాహకులు సమయపాలన పాటించి, నిబంధనలు పాటిస్తే కొంత వరకు ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

- రాము సామల
939 939 6555

# ఆగస్టు 31లోగా రిటర్నులు సమర్పించండి




### ఆడిట్ అవసరం లేని వారికి ఐటీ విభాగం సూచన

ఆడిటింగ్ పరిధిలోకి రాని వ్యాపార, వృత్తిపరమైన ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయపు పన్ను రిటర్నులను దాఖలు చేసేందుకు గడువు సమీపిస్తోంది. 2026-27 మదింపు సంవత్సరానికి (ఆర్థిక సంవత్సరం 2025-26) సంబంధించి, రిటర్నులు సమర్పించేందుకు ఆగస్టు 31 వరకు గడువుందని ఆదాయపు పన్ను విభాగం వెల్లడించింది. ఈ వ్యవధిలోపు రిటర్నులు సమర్పించాలని కోరింది. ఆడిటింగ్ వర్తించని పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయ వనరులను బట్టి, ఐటీఆర్-3, ఐటీఆర్-4, ఐటీఆర్-5, ఐటీఆర్-7 ఫారాలలో తగిన దానిని ఎంచుకుని, రిటర్నులు సమర్పించాలి.



# బిజినెస్




## లాభాల్లో ముగిసిన సూచీలు..

### 24,300 ఎగువకు నిఫ్టీ

దేశీయ మార్కెట్ సూచీలు మంగళవారం రాణించాయి. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, చమురు ధరలు అధిక స్థాయి వద్ద స్థిరంగా కొనసాగుతున్నప్పటికీ.. సూచీలు లాభాల బాట పట్టాయి. పీఎస్‌యూ బ్యాంక్, ఫార్మా, హెల్త్‌కేర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కలిసొచ్చింది. దీంతో సోమ వారం సెషన్ నష్టాలకు బ్రేక్ వేస్తూ సూచీలు నేడు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 286.98 పాయింట్ల లాభంతో 77,656.09 వద్ద ముగిసింది. నిఫ్టీ 115.50 పాయింట్లు పెరిగి 24,334.55 వద్ద స్థిరపడింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ 95.40గా ఉంది. సెన్సెక్స్30లో ఎటర్నల్, హెచ్‌సీఎల్, పవర్ గ్రిడ్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హిందుస్థాన్ యునిలీవర్ కంపెనీల షేర్లు తప్ప మిగతా కంపెనీల షేర్లన్నీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ ధర 89.52 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్స్ ధర 4,634.43 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




## టీసీఎస్ చేతికి పోర్షే అనుబంధ ఐటీ సంస్థ ఎంహెచ్‌పీ

### విలువ రూ.3,574 కోట్లు

దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), జర్మనీ విలాస కార్ల సంస్థ పోర్షే ఏజీ అనుబంధ ఐటీ సంస్థ ఎంహెచ్‌పీ మేనేజ్‌మెంట్ ఉండ్ ఐటీ-బెరాటుంగ్ జీఎంబీహెచ్ (ఎంహెచ్‌పీ)లో 100% వాటా కొనుగోలు చేయనున్నట్లు సోమవారం ప్రకటించింది. ఎంహెచ్‌పీ ఎంటర్‌ప్రైజ్ విలువ 320 మిలియన్ యూరోలు (దాదాపు రూ.3,574 కోట్లు). టీసీఎస్- పోర్షే మధ్య కుదిరిన 1.25 బిలియన్ యూరోల (దాదాపు రూ.14,000 కోట్ల) విలువైన అయిదేళ్ల వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఈ కొనుగోలు ప్రక్రియ భాగంగా ఉంది. అనుబంధ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నెదర్లాండ్స్ బీవీ ద్వారా ఈ కొనుగోలును పూర్తి చేయనున్నట్లు ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో టీసీఎస్ పేర్కొంది. ఎంహెచ్‌పీలో 100% ఈక్విటీ షేర్లను 320 మి.యూరోలకు కొనుగోలు చేయడానికి టీసీఎస్ నెదర్లాండ్స్ బీవీ డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది. యూరోపియన్ కమిషన్, జర్మనీ, రొమేనియా, నియంత్రణ సంస్థల అనుమతులకు లోబడి రాబోయే 3-4 నెలల్లో ఈ లావాదేవీ పూర్తి కానుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా పోర్షే కోసం ప్రత్యేకంగా 'ఏఐ మొబిలిటీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను టీసీఎస్ ఏర్పాటు చేయనుంది. తయారీ, ఇంజినీరింగ్, కార్యకలాపాలు, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ రంగాల్లో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగాన్ని పెంచడంపై ఇది దృష్టిపెట్టనుంది. ఎంహెచ్‌పీ నేపథ్యమిదీ: జర్మనీలోని లుడ్విగ్స్‌బర్గ్‌లో ఎంహెచ్‌పీ ప్రధాన కార్యాలయం ఉంది. ఆటోమోటివ్, తయారీ, ఏరోస్పేస్, రక్షణ, ఇంధన, ప్రభుత్వ రంగాల్లో మేనేజ్‌మెంట్, ఐటీ కన్సల్టెన్సీ సేవలను కంపెనీ అందిస్తోంది. ప్రస్తుతం ఎంహెచ్‌పీలో 4500 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. 2025లో ఈ సంస్థ 742 మి.యూరోల (సుమారు రూ.8300 కోట్ల) టర్నోవర్ నమోదుచేసింది. 'వాహన పరిశ్రమను ఏఐ, సాఫ్ట్‌వేర్, డేటా పునర్నిర్విస్తున్న సమయంలో, మా ఏఐ, ఇంజినీరింగ్ సామర్థ్యాలు, ఎంహెచ్‌పీ ఆటోమోటివ్ కన్సల్టింగ్ నైపుణ్యంతో కలిసి కొత్త భవిష్యత్తు మొబిలిటీ అనుభవాలను అందిస్తాయి. పోర్షేలో ఏఐ సంస్కరణలను వేగవంతం చేస్తాం' అని టీసీఎస్ ఎండీ, సీఈఓ కె.కృతివాసన్ తెలిపారు.



## హోండా రెబల్ 300 బైక్, ఏడీవీ 160 ప్రీమియం స్కూటర్ విడుదల

ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా ప్రీమియం ద్విచక్రవాహనాలపై దృష్టిసారించింది. ఏడీవీ 160 పేరిట ప్రీమియం స్కూటర్‌తో పాటు, రెబల్ 300 పేరిట క్రూయిజర్ మోటార్ సైకిల్‌ను దేశీయ మార్కెట్‌లోకి తాజాగా విడుదల చేసింది. ఇందులో ఏడీవీ స్కూటర్ ధర రూ.1.70 లక్షలు కాగా.. రెబల్ 300 ప్రారంభ ధర రూ.2.22 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది. గత నెల పరిచయం చేసిన పది మోడళ్లలో ఈ రెండూ ఉన్నాయి. రూ.5వేలు టోకన్ అమౌంట్ చెల్లించి వీటిని బుక్ చేసుకోవచ్చు. అక్టోబర్ నుంచి డెలివరీలు ప్రారంభం కానున్నాయి. రెబల్ 300 ద్వారా హోండా తొలిసారిగా క్రూజర్ మోటార్ సైకిల్ సెగ్మెంట్‌లోకి అడుగుపెట్టింది. ఇందులో 286 సీసీ లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఉంది. ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్, హోండా రోడ్ సింక్ కనెక్టివిటీతో కూడిన టీఎఫ్‌టీ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఇచ్చారు. టర్న్‌బైటర్న్ నావిగేషన్, డిస్క్‌బ్రేకులు, డ్యూయల్ ఛానెల్ ఏబీఎస్ వంటి సదు-పాయాలు ఉన్నాయి. ఈ మోడల్ ద్వారా దేశీయంగా ప్రీమియం మోటార్ సైకిల్ సెగ్మెంట్‌లో తన వాటాను పెంచుకోవాలని హోండా చూస్తోంది. ప్రస్తుతం ఈ సెగ్మెంట్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ మెటోర్ 350, గోన్ క్లాసిక్ 350 వంటి మోడళ్లు రెబల్ 300కు పోటీగా ఉన్నాయి.

# రెండో టెస్ట్‌లో టీమిండియా పట్టు

### తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 265/8

## ముగిసిన మూడో రోజు ఆట..







శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియా పట్టు బిగించింది. బ్యాటింగ్ తరహాలోనే బౌలింగ్‌లోనూ సత్తా చాటింది. దాంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి శ్రీలంక 83.4 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసింది. క్రీజులో లాహిరు కుమార(8 బ్యాటింగ్)తో పాటు సోనాల్ దినుషా(85 బ్యాటింగ్) ఉన్నాడు. పసిందు సూర్యబండార (133 బంతుల్లో 9 ఫోర్లతో 80) సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. భారత బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(3/47), మానవ్ సుతార్(3/83) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా తలో వికెట్ పడగొట్టారు. అరంగేట్ర స్పిన్నర్ సారాన్ష్ జైన్ ఒక్క వికెట్ తీయలేకపోయాడు. శ్రీలంక ఇంకా 238 పరుగుల వెనుకంజలో ఉంది. నాలుగో రోజు ఆటలో వీలైనంత త్వరగా శ్రీలంకను ఆలౌట్ చేసి భారత్ బ్యాటింగ్‌కు దిగే అవకాశం ఉంది. ఒక సెషన్ పాటు బ్యాటింగ్ చేసి 300 ప్లస్ లక్ష్యాన్ని శ్రీలంక ముందు ఉంచి విజయం కోసం ప్రయత్నించనుంది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 503/9 స్కోర్ వద్ద డిక్లేర్డ్ చేసిన సంగతి తెలిసిందే. 8/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన శ్రీలంకకు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. కామిల్ మిషారా(19)ను ప్రసిధ్ కృష్ణ ఔట్ చేయగా.. కామిందు మెండీస్‌తో కలిసి పసిందు సూర్య బండార ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో అతను 76 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 87 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు. కామిందు మెండీస్(32)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో శ్రీలంక 130/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. ఈ సమయంలో వర్షం అంతరాయం కలిగించడంతో రెండో సెషన్ ఆలస్యంగా ప్రారంభమైంది. సెకండ్ సెషన్ ఆరంభంలోనే ధనంజయ డిసిల్వా(8)ను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చాడు. దాంతో శ్రీలంక 137 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో సోనాల్ దినుషాతో కలిసి పసిందు జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. సెంచరీ దిశగా సాగిన పసిందును జడేజా క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ వెంటనే నిరోషన్ డిక్‌వెల్లా(0)ను సిరాజ్ డకౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. కేశర నువాంతతో కలిసి సోనాల్ దినుషా పోరాడాడు. తొలి టెస్ట్ ఫామ్‌ను కొనసాగిస్తూ.. 82 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో శ్రీలంక 216/7 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఈ జోడీ ఆచితూచి ఆడింది. 57 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని మానవ్ సుతార్ విడదీసాడు. ఈ వికెట్‌తో 20 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. లాహిరు కుమారా ఆచితూచి ఆడగా.. సొనాల్ దినుషా తనదైన శైలిలో బ్యాటింగ్ చేశాడు. మరో వికెట్ పడకుండా ఈ ఇద్దరూ జాగ్రత్త పడటంతో శ్రీలంక 265/8 స్కోర్ వద్ద మూడో రోజు ఆటను ముగించింది.



## సీఎస్కేలో వాటాల కొనుగోలుకు ధోని ఆసక్తి..?

మహేంద్ర సింగ్ ధోని-సీఎస్కే బంధం ఈనాటిది కాదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ తొలి ఎడిషన్ నుంచి టీమ్ఇండియా మాజీ కెప్టెన్ ఈ ఫ్రాంచైజీతోనే కొనసాగుతున్నాడు. ఎల్లో జెర్సీలో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఎన్నో రికార్డులు అందిస్తూ అభిమానులను అలరిస్తున్నాడీ తలా. ఇప్పుడు ఈ బంధాన్ని మహీ మరింత బలంగా మార్చుకోవాలనుకున్నాడు. ఇందుకోసమే సీఎస్కే ఫ్రాంచైజీలో వాటాలు కొనుగోలు చేసేందుకు ధోని ప్రయత్నించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ధోని కోరుకున్నంత వాటా ఇచ్చేందుకు ఫ్రాంచైజీ సుముఖంగా లేదని తెలిపాయి. తొలుత సీఎస్కేలో 25 శాతం వాటా కొనుగోలు చేస్తానని ధోని ప్రతిపాదన చేసినట్లు సమాచారం. కానీ, 3 శాతం వాటానే విక్రయిస్తామని యాజమాన్యం చెప్పిందట. ఆ తర్వాత ధోని తన డిమాండ్‌ను 20 శాతానికి తగ్గించుకున్నటికీ.. సీఎస్కే అందుకు అంగీకరించలేదని తెలుస్తోంది. అయితే, ధోని-సీఎస్కే మధ్య ఈ చర్చలన్నీ మాటపూర్వకంగానే జరిగినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఎలాంటి రాతపూర్వక ప్రతిపాదనలు చేయలేదని పేర్కొన్నాయి. కాగా.. ఈ పరిణామాల నేపథ్యంలో సీఎస్కేతో ధోని సంబంధాలు దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. 2025 ఐపీఎల్ మెగా వేలానికి ముందు రూ.4 కోట్లతో ధోనిని సీఎస్కే రిటైన్ చేసుకుంది. అయితే, గాయం కారణంగా ఈ ఏడాది సీజన్‌లో అతడు ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడం గమనార్హం.

## శ్రీలంక బ్యాటర్‌పై ఐసీసీ చర్యలు



శ్రీలంక బ్యాటర్ ప్రభాత్ జయసూర్యపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) చర్యలు తీసుకుంది. భారత్‌తో కొలంబో వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌లో ప్రభాత్ జయసూర్య.. ఐసీసీ నియమావళిని ఉల్లంఘించాడనే కారణంతో ఓ డీ మెరిట్ పాయింట్ కేటాయించడంతో పాటు మందలించింది. రెండో రోజు ఆటలో మానవ్ సుతార్ బౌలింగ్‌లో ఔటైన ప్రభాత్ జయసూర్య.. మైదానం వీడే సమయంలో బౌండరీ లైన్‌ను బ్యాట్‌తో కొట్టాడు. ఈ చర్య ఐసీసీ ఆర్టికల్ 2.2 క్రికెట్ పరికరాలు, దుస్తులు, మైదాన సామగ్రిని ధ్వంసం చేయడం కిందికి వస్తుంది. దాంతో అతను ఐసీసీ లెవెల్ 1 రూల్‌ను ఉల్లంఘించినట్లు తేలింది. ప్రభాత్ జయసూర్య తన తప్పిదాన్ని, విధించిన శిక్షను అంగీకరించాడు. దాంతో ఈ వ్యవహారానికి సంబంధించి తదుపరి విచారణ అవసరం లేదని ఐసీసీ తమ ప్రకటనలో పేర్కొంది.

## సెమీఫైనల్ రేసు నుంచి వైదొలిగిన భారత్

### అర్జెంటీనా చేతిలో 3-5 గోల్స్ తేడాతో ఓటమి




పురుషుల హాకీ వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్‌లో భారత జట్టుకు పరాభవం కలిగింది.. సోమవారం అర్జెంటీనాతో జరిగిన కీలకమైన పూల్ ఈ మ్యాచ్‌లో భారత్ 3-5 గోల్స్ తేడాతో ఘోర ఓటమి ఎదుర్కొంది. సెమీఫైనల్ చేరాలంటే కనీసం మూడు గోల్స్ తేడాతో గెలవాల్సిన తప్పనిసరి పరిస్థితిలో బరిలోకి దిగిన భారత జట్టు, ఆరంభం నుంచే తీవ్ర ఒత్తిడిలో కూరుకు పోయింది. ఈ ఓటమితో పూల్ ఈ లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఒక్క పాయింట్ కూడా సాధించలేకపోయిన ఇండియా సెమీస్ ఆశలు ఆవిరయ్యాయి. పూల్ ఈ నుంచి నెదర్లాండ్స్ ఇప్పటికే సెమీఫైనల్ బెర్తును దక్కించుకుంది. మ్యాచ్ మొదలైన మొదటి నిమిషంలోనే అర్జెంటీనా ఆటగాడు జోక్విన్ తోస్కాని అద్భుతమైన ఫీల్డ్ గోల్ చేసి భారత గోల్ కీపర్ మోహిత్ ను బురిడి కొట్టించాడు. ఆ తర్వాత ఆరో నిమిషంలో నికోలస్ డెల్లా టోర్రే పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచి అర్జెంటీనా ఆధిక్యాన్ని 2-0 తో రెట్టింపు చేశాడు. 10వ నిమిషంలో అభిషేక్ అందించిన పాస్‌తో సుఖ్‌జీత్ సింగ్ గోల్ కొట్టి భారత్‌ను రేసులోకి తెచ్చేందుకు ప్రయత్నించాడు. అయితే పాసింగ్ లోపాలు, బంతి నియంత్రణ కోల్పోవడం వల్ల భారత దాడులు వరుసగా నిరాశ పర్చాయి. రెండో క్వార్టర్‌లో ఎలాంటి గోల్స్ నమోదు కాకపోవడంతో హాఫ్ టైమ్ సమయానికి భారత్ 1-2 తో వెనుకంజలో నిలిచింది. మూడో క్వార్టర్ ప్రారంభమైన వెంటనే అర్జెంటీనా మరింత దూకుడు కనబర్చింది. 33వ నిమిషంలో టోమస్ డొమెనె రివర్స్ హిట్‌తో గోల్ చేసి ఆధిక్యాన్ని 3-1 కి పెంచాడు. ఆ తర్వాత భారత డిఫెన్స్ చేసిన తప్పిదాన్ని సొమ్ము చేసుకుంటూ డొమెనె పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చి స్కోరును 4-1 గా తిరుగులేని విధంగా మలిచాడు. దీంతో టోర్నమెంట్‌లో అతడి గోల్స్ సంఖ్య ఏడుకు చేరి, హర్మన్‌ప్రీత్ సింగ్ (6 గోల్స్) ను దాటాడు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ డ్రాగ్ ఫ్లిక్స్‌ను అర్జెంటీనా డిఫెండర్లు సమర్థవంతంగా అడ్డుకోవడంతో భారత్‌కు దక్కిన పెనాల్టీ కార్నర్లు వృథాగా మారాయి.

## నటనను నీ నుంచి నేర్చుకోవాల్సిందే

### బేబీ నక్షత్రకు నటుడు ధనుష్ ప్రశంసలు




'ఇరుముడి' చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ అందుకుంటోంది. ముఖ్యంగా సినిమాలోని కథ, భావోద్వేగ సన్నివేశాలు, నటీనటుల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రవితేజ నటనతో పాటు ఆయన కుమార్తె పాత్రలో నటించిన బాలనటి బేబీ నక్షత్ర నటనకు విశేష ప్రశంసలు దక్కుతున్నాయి. తండ్రి–కూతుళ్ల మధ్య ఉండే అనుబంధాన్ని తెరపై ఎంతో భావోద్వేగంగా చూపించడంలో ఈ ఇద్దరి నటన కీలక పాత్ర పోషించిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. 'ఇరుముడి' సక్సెస్ మీట్ తర్వాత దర్శకుడు శివ నిర్వాణ బేబీ నక్షత్రకు ఒక ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇచ్చారు. జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటుడు ధనుష్‌తో నక్షత్రకు వీడియో కాల్ ఏర్పాటు చేశారు. సినిమాలో ఆమె నటనను చూసిన ధనుష్ చిన్నారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ వీడియో కాల్‌లో ధనుష్ మాట్లాడిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నక్షత్ర నటనను ప్రశంసిస్తూ, ఎప్పుడైనా ఇద్దరం కలిసినప్పుడు 'నేను నీ దగ్గర నటన నేర్చుకోవాలి' అంటూ సరదాగా చెప్పారు.. ఒక స్టార్ హీరో, జాతీయ అవార్డు విజేత నుంచి ఇలాంటి ప్రశంసలు రావడంతో నక్షత్ర ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

## నేడు విడుదలవుతున్న టాక్సిక్

### టిక్కెట్ రేట్ల పెంపునకు తెలంగాణలో అనుమతి

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' ఆగస్టు 26 ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న తరుణంలో, తెలంగాణ ప్రభుత్వం సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు హోమ్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలుపుకుని రూ. 50, అలాగే మల్టీప్లెక్స్‌లు మరియు స్పెషల్ థియేటర్లలో రూ. 100 వరకు అదనంగా టికెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చారు. పెంచిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి సెప్టెంబర్ 4 వరకు పది రోజుల పాటు అమలులో ఉంటాయి. అలాగే ఈ పది రోజుల పాటు రోజుకు అదనంగా ఒక షోతో కలుపుకుని మొత్తం 5 షోలు ప్రదర్శించుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ధరల పెంపుతో పాటు మరికొన్ని కీలక నిబంధనలను కూడా ఖరారు చేసింది. సినీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అకౌంట్‌కు నిర్మాణ సంస్థ 'కేవీఎన్–మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ ఎల్‌ఎల్‌పీ' తక్షణమే రూ. 1 కోటి విరాళంగా అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిధులను పూర్తిగా సినీ కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయనున్నారు. అలాగే, సినిమా ప్రదర్శన సమయంలో మాదకద్రవ్యాలు, నార్కోటిక్స్ మరియు సైబర్ క్రైమ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించే ప్రత్యేక ప్రకటనలను తప్పనిసరిగా ప్రదర్శించాలని థియేటర్ల యాజమాన్యాలను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలన్నీ ఎలాంటి లోపాలు లేకుండా కచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు మరియు సినిమా లైసెన్సింగ్ అధికారులకు అప్పగించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శిఖా గోయల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. టాక్సిక్' చిత్రాన్ని తెలంగాణలో ప్రముఖ నిర్మాత, పంపిణీ దారుడు, ఎఫ్.డి.సి. ఛైర్మన్ దిల్ రాజు విడుదల చేస్తున్నారు.




## ఇరుముడి మూవీకి ఫ్యామిలీ ఆడియెన్స్ బ్రహ్మరథం

### కలెక్షన్లలో వందకోట్ల క్లబ్‌కు చేరిన మూవీ

మాస్ మహారాజా రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ సినిమా కలెక్షన్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకుంది. రవితేజ కెరీర్‌లో అత్యంత వేగంగా రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిన చిత్రంగా 'ఇరుముడి' నిలిచింది. చాలా కాలంగా ఒక భారీ కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న రవితేజకు ఈ చిత్రం కెరీర్‌లోనే ప్రత్యేకమైన విజయాన్ని అందించిందని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. సాధారణంగా వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చే మొదటి సోమవారం చాలా సినిమాల బుకింగ్స్, ఆక్యుపెన్సీలు తగ్గడం సహజం. కానీ 'ఇరుముడి' విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపించింది. విడుదలైన నాలుగో రోజు కూడా సినిమా బుకింగ్స్ బలంగా కొనసాగడంతో ట్రేడ్ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. మొదటి రోజు స్థాయికి దగ్గరగా బుకింగ్స్ నమోదవడం 'ఇరుముడి'పై ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. రీజినల్ సినిమాల్లో ఫస్ట్ మండే బుకింగ్స్ పరంగా కూడా ఈ చిత్రం కొత్త రికార్డులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. 'ఇరుముడి' హవా టికెట్ సేల్స్‌లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో కేవలం నాలుగు రోజుల్లోనే 38 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. భారీ స్థాయిలో ప్రేక్షకులు థియేటర్లకు తరలిరావడంతో అనేక ప్రాంతాల్లో షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి. ఏపీ, తెలంగాణలోని పలు ప్రధాన కేంద్రాల్లో ఇప్పటికే హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి సినిమాకు మంచి స్పందన




రావడం చిత్రానికి పెద్ద ప్లస్‌గా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి నాలుగు రోజుల్లో రూ.100 కోట్ల గ్రాస్ మైలురాయిని చేరుకున్న 'ఇరుముడి' ఇప్పుడే తన రికార్డుల వేటను ప్రారంభించినట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా ఇంకెన్ని అరుదైన రికార్డులు తన ఖాతాలో వేసుకుంటుందో చూడాలి.

## బికినీలో కృతిసనన్ రక్షాబంధన్ సెలబ్రేషన్స్

### ఏకి పడేసిన నటి, ఎంపి కంగనా రనౌత్

కృతి సనన్ ఇటీవల నటించిన ఓ యాడ్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఇప్పటికే నెట్టింట విమర్శలు రాగా.. బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ తాజాగా మండిపడ్డారు. రక్షా బంధన్ అంటే ప్రతి సోదరికీ ఎంతో ప్రత్యేకమైన రోజు. అంత గొప్ప సమయంలో హుందాగా కనిపించాలి. ఈ సాంప్రదాయ పండగకు సంబంధించిన ప్రకటనలో ఇలాంటి దుస్తులా ధరించేది. ఈ రోజుల్లో మహిళలకు లెహంగాలు, జీన్స్, సల్వార్ కమీజ్, చీరలు, పంజాబీ డ్రెస్‌లు.. ఇన్ని రకాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నా.. ఇలాంటి బికినీ ధరించి రాఖీ ఎందుకు కడతారు?. ఈ యాడ్ చేసిన స్టైలిష్ట్‌కు ఈ ఆప్షన్లు కనిపించలేదా? ఈ యాడ్ ఉద్దేశపూర్వకంగా చేసినట్లుంది. చాలా అసహ్యంగా కనిపిస్తోందని తన ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. ఇటీవల విడుదలైన ఈ యాడ్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా కృతిని ట్రోల్ చేస్తున్నారు. డ్రెస్‌తో పాటు.. ఈ యాడ్‌లో పెంపుడు కుక్కకు రాఖీ కడుతూ కృతి కనిపించడంతో విమర్శలు మరింత ఎక్కువయ్యాయి. ఈ యాడ్‌పై ఇప్పటి వరకూ యాజమాన్యం, కృతి సనన్ స్పందించలేదు.






## దేశ విభజన నేపథ్యంలో బట్వారా 1947

### పేలవ ప్రదర్శనతో ఆకట్టుకోలేకపోయిన చిత్రం

సన్నీ డియోల్ హీరోగా దేశ విభజన గాథ నేపథ్యంలో ఆమిర్ ఖాన్ నిర్మించిన 'బట్వారా 1947' చిత్రం ఆగస్ట్ 14న విడుదలైంది. ఈ సినిమా బాక్సాఫీస్ బరిలో చాలా పేలవమైన ప్రభావాన్ని చూపించింది. దీనికి ముందు ఇదే తరహాలో వచ్చిన 'మై వాపస్ ఆవుంగా' దీనికంటే బెటర్ గా పెర్ఫార్మ్ చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'బట్వారా' చిత్రంతో ఆమిర్ ఖాన్‌కు దాదాపు 90 కోట్ల నష్టం వచ్చిందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పుడీ సినిమా ఓటీటీ డీల్ సందిగ్ధంలో పడింది. నిజానికి సినిమా రిలీజ్ కు ముందు ఓ ప్రముఖ ఓటీటీ సంస్థ రూ. 125 కోట్లను ఆఫర్ చేసిందట. కానీ అప్పుడు అందుకు ఆమిర్ ఖాన్ అంగీకరించలేదని తెలిసింది. ఇప్పుడు సినిమా విడుదలై పరాజయం పాలు కావడంతో ఏ ఓటీటీ ప్లాట్ ఫామ్ కూడా దీని హక్కులపై ఆసక్తి చూపడం లేదట. 'బట్వారా' సినిమా విడుదలకు ముందే ఓటీటీ డీల్ కుదర్చుకోమని, ఆ కారణంగా ఆర్థికంగా ఉపయోగపడుతుందని ఆమిర్‌కు సన్నీడియోల్ చెప్పినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఆయన దానిని ఖండించారు. తమ మధ్య ఓటీటీ డీల్‌కు సంబంధించి ఎలాంటి చర్చ జరగలేదని ఆయన అన్నారు. 'బట్వారా' సినిమా విషయంలో తాను గర్వం పడుతుంటానని, బాక్సాఫీస్ ఫలితాలు సినిమా క్వాలిటీని ప్రతిఫలించవని ఆయన తెలిపారు. తన తండ్రి కెరీర్ లో హృషికేశ్ ముఖర్జీ తీసిన 'సత్యకామ్' ఉత్తమ చిత్రంగా తాను భావిస్తానని, కాని ఆ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ పరాజయాన్ని చవిచూసిందని సన్నీ డియోల్ చెప్పారు. అయితే 'బట్వారా' నష్టాలు రాబోయే రోజుల్లో భర్తీ అవుతాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.



## 'ఇరుముడి' మనసును ఎంతగానో హత్తుకుంది

మాస్ మహారాజా రవితేజ ఖాతాలో చాలాకాలం తర్వాత 'ఇరుముడి' రూపంలో భారీ బ్లాక్ బస్టర్ హిట్ పడింది. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆగస్టు 21న విడుదలై, బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతోంది. కేవలం నాలుగు రోజుల్లోనే ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరి సరికొత్త సంచలనం సృష్టించిందని సమాచారం. సామాన్య ప్రేక్షకుల నుంచే కాకుండా సినీ ప్రముఖుల నుంచి కూడా ఈ చిత్రానికి విశేష ప్రశంసలు లభిస్తున్నాయి. ఇప్పటికే విజయ్ దేవరకొండ, సందీప్ రెడ్డి వంగా ఈ చిత్రాన్ని మెచ్చుకోగా, తాజాగా నేషనల్ క్రష్ రష్మిక మందన్న 'ఇరుముడి' చిత్రంపై సోషల్ మీడియా ద్వారా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఈ సినిమా తన మనసును ఎంతగానో హత్తుకుందని ఆమె పేర్కొన్నారు. చిన్నతనంలో మనకు ఏదైనా బాధ కలిగితే అమాయకత్వంతో పెద్దవాళ్లకు చెబుతామని, కానీ ఆ తర్వాత ఏం జరిగినా నోరు మూసుకుని ఊరుకోవాలని నేర్పిస్తారనే నిజాన్ని ఈ సినిమాలో చాలా బాగా చూపించారని ఆమె తెలిపారు. ఈ చిత్రం ఒక అద్భుతమైన సర్ ప్రైజ్ అని, సమాజంలో కచ్చితంగా మాట్లాడాల్సిన అంశాలనే సినిమాలో ధైర్యంగా ప్రస్తావించారని రష్మిక ప్రశంసించారు. ఈ సందర్భంగా రవితేజకు ప్రత్యేక అభినందనలు తెలిపిన ఆమె, ఆయన విజయం చూసి తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే నటి నక్షత్ర తన నటనతో సూర్యకాంతిలా మెరిసిందని, ఆమె నవ్వు తన పెదవులపై చిరునవ్వు నింపిందని మెచ్చుకున్నారు. దర్శకుడు శివ నిర్వాణ ఈ విజయానికి అన్ని విధాలా అర్హులని పొగుడుతూ.. ఇంతటి సుందరమైన చిత్రాన్ని అందించినందుకు చిత్రబృందానికి ధన్యవాదాలు తెలిపారు.

PUBLISHED AND OWNED BY **DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS** 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJ-GIRI, TELANGANA - 500083..**EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132**, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com